సంపుటి 5, సంచిక 19

# న్యూ ఇండియా సమాచార్

ఏప్రిల్ 1-15, 2025

ఉచిత పంపిణీ కోసం



# ముద్ర
## మరింత బలం

ముద్ర యోజన గత 10 సంవత్సరాల కాలంలో సమ్మిళిత, సుస్థిర, విలువ ఆధారిత పారిశ్రామిక సంస్కృతిని అభివృద్ధి చేయడం ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక ముఖచిత్రాన్ని విప్లవాత్మకంగా మార్చేసింది.

61 సంవత్సరాల సాగరశక్తి

# ప్రధాన సాగర శక్తిగా మారుతున్న భారత్

*భారతదేశానికి సమున్నతమైన సాగర చరిత్ర ఉంది. భారత వాణిజ్యంలో వస్తు పరిమాణపరంగా 95 శాతం, విలువపరంగా 74 శాతం వాణిజ్యం సముద్ర జలాల ద్వారానే జరుగుతోంది. అంతే కాదు మనకు లభిస్తున్న చమురు, సహజ వాయు వనరుల్లో 80 శాతం మొత్తానికి సముద్ర జలాలే ఆధారంగా ఉన్నాయి. నెలల తరబడి ఇళ్లు, కుటుంబాలకు దూరంగా ఉంటూ సముద్ర జలాల్లో జీవనం గడుపుతున్న వారే మన ఈ సాగర సంపద అంతటికీ బలమైన పునాదిగా ఉన్నారు. దేశ వ్యాపార, వాణిజ్యాలకు విశేషమైన వాటా అందిస్తున్నారు. అలాంటి వారందరికీ కృతజ్ఞతాపూర్వకంగా ఏప్రిల్ 5వ తేదీని జాతీయ సాగర దినోత్సవంగా పాటిస్తున్నాం. 1919 సంవత్సరంలో ఇదే రోజున భారత తొలి వాణిజ్య నౌక ఎస్ఎస్ లాయల్టీ ముంబై నుంచి లండన్‌కు బయలుదేరడమే ఆ వేడుక ఈ రోజున నిర్వహించుకోవడానికి కారణం. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించక ముందు భారతదేశానికి చెందిన సముద్ర మార్గాలన్నింటిపై బ్రిటిషర్ల గుత్తాధిపత్యం కొనసాగుతున్న సమయంలో సాధించిన ఘన విజయం ఇది. 1964 నుంచి మనం జాతీయ సాగర దినోత్సవం నిర్వహించుకుంటున్నాం.*



“భారతదేశం ఘనమైన సాగర వారసత్వం కలిగి ఉంది. ఇది మనందరికీ గర్వకారణం. జాతీయ సాగర దినోత్సవం సందర్భంగా సాగర జలాల్లో మన పురోగతికి కారణమైన వారందరినీ మనం గుర్తు చేసుకుందాం. పోర్టు ఆధారిత అభివృద్ధికి మనందరం కట్టుబడదాం.

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 5, సంచిక 19 | ఏప్రిల్ 1-15, 2025



సంపాదకులు
ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

కన్సల్టింగ్ ఎడిటర్
విభోర్ శర్మ

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

చీఫ్ డిజైనర్
శ్యామ్ తివారీ

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...



ముఖపత్ర కథనం
ముద్ర యోజనకు దశాబ్ది

### "ముద్ర" నుంచి ఉద్భవించిన పారిశ్రామిక అమృత ధార

ఒక దశాబ్ది క్రితం ప్రారంభించిన పిఎం ముద్ర యోజన కింద ఇప్పటి వరకు 52 కోట్లకు పైగా దరఖాస్తులను ఆమోదించారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఔత్సాహిక పారిశ్రామికుల విషయంలో ప్రదర్శించిన విశ్వాసమే ముద్ర యోజన మూల కథాంశం. విప్లవాత్మకమైన ఈ పథకం ప్రజలను మధ్య దళారీల కబంధ హస్తాల నుంచి కాపాడి వారికి అవసరమైన ఆర్థిక వనరులు అందుబాటులోకి తెచ్చింది. ఆర్థికంగా, సామాజికంగా వారిని బలోపేతం చేయడంతో పాటు వికసిత్ భారత్‌కు నవ్య పథాన్ని అందించింది....| 14-27

బడ్జెట్ వెబినార్

### వికసిత్ భారత్ నిర్మాణానికి బాట



పథకాల ప్రయోజనాలు వరుసలో చిట్టచివరిలో ఉన్న వారికి అందించే ప్రయత్నం | 10-13


**సంక్షిప్త సమాచారం** | 4-5

**సహకారంలో ప్రపంచ భాగస్వామ్యాల ద్వారానే సుసంపన్నత సాధ్యం**
సహకార రంగ సమీక్షా సమావేశంలో కొత్త మంత్రం ఉద్బోధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ | 28-29

**"దేవభూమి"కి "ఆఫ్ సీజన్" అంటూ ఏదీ ఉండకూడదు**
ఉత్తరాఖండ్‌లో వింటర్ టూరిజంకు ప్రధాని నరేంద్ర మోదీ అభ్యర్థన | 30-31

**కేంద్ర కేబినెట్ నిర్ణయాలు**
కేదార్‌నాథ్-హేమ్‌కుండ్ సాహిబ్‌కు రోప్‌వేలు నిర్మించనున్న ప్రభుత్వం | 32

**అభివృద్ధి చెందిన దేశం దిశగా నిలకడగా అడుగులు**
మహిళా దినోత్సవం సందర్భంగా లఖపతి దీదీలతో ప్రధాని నరేంద్ర మోదీ సంభాషణ | 33-35

**ఎన్ఎక్స్‌టి కాంక్లేవ్: నవకల్పనల భూమిగా మారుతున్న భారత్**
విమాన వాహక నౌకల నుంచి సెమీ కండక్టర్ల వరకు విభిన్న రంగాల్లో తెరుచుకుంటున్న అభివృద్ధి మార్గాలు | 36-37

**మారిషస్‌లో మినీ ఇండియా**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ అత్యున్నత పౌర పురస్కారం | 38-39


వ్యక్తిత్వం: డాక్టర్ బిందేశ్వర్ పాఠక్

### "అతని జీవితం శుభ్రతకు అంకితం"



సామాజిక సేవా రంగంలో అసాధారణ కృషికి "పద్మ విభూషణ్" పురస్కారం (మరణానంతరం) | 40

ప్రత్యేక నివేదిక: మహిళా సాధికారత

### ఆర్థిక భవిష్యత్తును నిర్మించుకుంటున్న భారత మహిళలు



ప్రభుత్వ చర్యలు మహిళలకు అత్యవసర సర్వీసులు అందుబాటులోకి తెచ్చాయి. సామాజిక, ఆర్థిక విభాగాల్లో వారి భాగస్వామ్యం పెరిగింది. సమాజంలో మహిళ పాత్రపై దాని ప్రత్యక్ష ప్రభావం ఎంతో ఉంది. ఇప్పుడు వారు నిర్ణయాత్మక పాత్రతో బలంగా ముందుకు సాగుతున్నారు. | 6-9


**Published & Printed By:** Yogesh Kumar Baweja, Director General, on behalf of Central Bureau Of Communication.
**Printed At:** Kaveri Print Process Pvt. Ltd. A-104, Sec-65, Noida-201301 U.P.
**Communication Address:** Room No–316, National Media Centre, Raisina Road, New Delhi-110001.
**e-mail:** response-nis@pib.gov.in, **RNI No.:** DELTEL/2020/78829

# సంపాదకీయం...

# ముద్ర: వికసిత్ భారత్ సంకల్పాల సాధనకు పునాది

***నమస్కారం,***

ఉత్సాహం, ఆకాంక్షలు సంపూర్ణంగా పొంగి పొరలుతున్న దేశం యువభారత్. నేడు దేశానికి ప్రతిభ కొరత ఏ మాత్రం లేదు. ఏ వర్గానికి చెందిన వారు, ఏ రంగానికి చెందిన వారు అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరిలోనూ ప్రత్యేక సామర్థ్యం ఉంది. ఆ ప్రతిభను గుర్తించి వారిలోని ఔత్సాహిక పారిశ్రామిక తత్వానికి ప్రోత్సాహం కల్పించడం అవసరం. గత దశాబ్ది కాలంగా ప్రజల్లోని ప్రత్యేకించి యువతలోని ఈ ప్రతిభను ముద్ర యోజన పటిష్ఠం చేస్తోంది. కేంద్రప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మకమైన చొరవ ఇది. తమ కృషి ద్వారా విజయం సాధించాలన్న పట్టుదల గల యువతకు, మహిళలకు ఇది చక్కని అవకాశం కల్పిస్తోంది. ఇది కేవలం స్వయం-ఉపాధి అవకాశాలు కల్పించడమే కాదు... ప్రజలను ఉద్యోగాలు కల్పించే వారుగా తీర్చి దిద్దుతోంది.

ఏప్రిల్ 1వ తేదీన కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమయింది. భారత ఆర్థిక వ్యవస్థలో మార్పునకు నాంది పలికిందిగా గుర్తింపు సాధించిన "ముద్ర" పథకం ప్రారంభమై అదే సమయానికి దశాబ్ది పూర్తి కావడం యాదృచ్ఛికమే. 2015-16 సార్వత్రిక బడ్జెట్లో ముద్ర పథకాన్ని ప్రకటించారు. అదే ఏడాది అంటే 2015 ఏప్రిల్ 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. చిన్న చిన్న ఆర్థిక అవసరాలు తీర్చగల ఒక వేదికగా గత 10 సంవత్సరాల కాలంలో ముద్ర రూపు దిద్దుకుంది. సూక్ష్మ పరిశ్రమలు, సంస్థలు స్థాపించే వారికి ఎలాంటి అవరోధాలు లేకుండా తేలిగ్గా రుణాలందిస్తూ భారీ సంఖ్యలో ఔత్సాహిక యువకులు వ్యాపారాలు ప్రారంభించుకునేందుకు సహాయకారిగా నిలిచింది. ముద్రను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేసిన కృషి, అనుసరించిన విధానాల కారణంగా లక్షలాది ఎంఎస్ఎంఇలు ఇప్పుడు వ్యవస్థాత్మక ఆర్థిక వ్యవస్థలో భాగం అయ్యాయి. మితిమీరిన వడ్డీలు వసూలు చేసే వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల నుంచి ఇవి బయటపడ్డాయి.

అలాగే అట్టడుగు స్థాయిలో భారీ సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ పథకం సహాయకారిగా ఉంది. తయారీ, సేవా, రిటైల్ రంగాలు, అనుబంధ విభాగాల్లో ఆదాయం, ఉపాధి అవకాశాలు రెండింటికీ ఊతం ఇస్తూ సంస్థల సంక్షేమానికి దోహదపడుతోంది. వికసిత్ భారత్ సంకల్పానికి కీలకమైన పునాదిగా మారిన ముద్ర యోజన ఈ సంచికలో ముఖపత్ర కథనంగా వస్తోంది.

దీనికి తోడు స్వచ్ఛత విభాగంలో ఎనలేని కృషి చేసిన పద్మ విభూషణ్ డాక్టర్ బిందేశ్వర్ పాఠక్ జయంతిని పురస్కరించుకుని ఆయన జీవిత గాథను వ్యక్తిత్వ విభాగంలో ప్రచురించాం. కేంద్ర కేబినెట్ నిర్ణయాలు, గత 15 రోజుల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమాల వివరాలు కూడా ఇందులో ఉన్నాయి.


వీటన్నింటికీ తోడు ఏప్రిల్ 5వ తేదీ జాతీయ సాగర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇచ్చిన ప్రత్యేక కథనం, ఏప్రిల్ 14 బాబా సాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వెనుక కవర్ పేజీపై ఇచ్చిన కథనం ఈ సంచికలో ప్రత్యేక ఆకర్షణలు.

మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.

(ధీరేంద్ర ఓఝా)

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ డౌన్ లోడ్ చేసుకోండి.**
https://newindiasamachar.pib.gov.in/

# మెయిల్ బాక్స్






### వికసిత్ భారత్ ప్రచారంపై చక్కని సమాచారం ఇస్తున్నారు

దేశానికి వరుసగా మూడో విడత ప్రధాని అయిన నరేంద్ర మోదీ 2047 నాటికి దేశం వికసిత్ భారత్‌గా మారాలని ఆకాంక్షిస్తున్నారు. దేశంలో ఈ దిశగా కృషి ఇప్పటికే ప్రారంభమయింది. న్యూ ఇండియా సమాచార్‌లో ప్రచురించే వ్యాసాల ద్వారా ఈ పనులన్నింటికీ సంబంధించిన సమాచారం మేం అందుకుంటున్నాం. దేశం, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఈ పత్రిక అందిస్తోంది.

**సుమంత్ కుమార్ సోమ్**
**somsumanta2013@gmail.com**

### విభిన్న రంగాలకు చెందిన కథనాలు అందిస్తున్నారు

న్యూ ఇండియా సమాచార్ తాజా సంచికలన్నీ కీలకమైన అంశాలకే ప్రాధాన్యం ఇచ్చే కథనాలతో ఆకర్షణీయమైన ముఖచిత్రం, డిజైన్‌తో ఆకట్టుకుంటున్నాయి. ఈ పత్రికలో ప్రస్తావించని రంగం అంటూ ఏదీ లేదు. ఈ పత్రిక చదవడం ద్వారా పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులందరూ కచ్చితంగా ప్రయోజనం పొందుతారు. పత్రికపై ముద్రించే చిత్రాలు ఆ సంచిక ఏ అంశానికి ప్రాధాన్యత ఇస్తూ రూపొందించినదో తేలిగ్గా అర్థమయ్యేలా ఉంటాయి.

**పి. ప్రేమ**
**prof.prema@gmail.com**

### ఊబకాయం తగ్గించేందుకు సమర్థవంతమైన కృషి జరగాలి

ప్రధాని నరేంద్ర మోదీ నెలవారీ ఆకాశవాణిలో నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో ఇటీవల ఊబకాయం గురించి మాట్లాడారు. మనందరం దీని గురించి తీవ్రంగా ఆలోచించాలి. ఈ సమస్యను తగ్గించేందుకు మనందరం సమర్థవంతమైన, అర్థవంతమైన కృషి చేయాలి.

**టీఎస్ కార్తిక్**
**vtra1636@gmail.com**

### వర్తమాన కథాంశాల గురించి పత్రిక వివరిస్తోంది

న్యూ ఇండియా సమాచార్ ఒక అద్భుతమైన పక్ష పత్రిక. వర్తమాన సంఘటనలు, దేశంలో చోటు చేసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఈ పత్రిక అందిస్తోంది. ఈ పత్రిక చదవడాన్ని నేనెంతో ఇష్టపడుతున్నాను. ప్రచురణకర్త, సంపాదకుడు, న్యూ ఇండియా సమాచార్ బృందం అందరికీ అభినందనలు.

**ప్రొఫెసర్ (డాక్టర్) ముఖేష్ అగర్వాల్**

### అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియచేస్తున్నారు

నేను న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా చదువుతూ ఉంటాను. ఇది చక్కని పత్రిక. దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈ పత్రిక ద్వారా నేను తెలుసుకోగలుగుతున్నాను.

**జనార్దన్ దేబత**
**janardandebata63@gmail.com**

## సిల్వాసాలో నమో ఆస్పత్రి ప్రారంభం



దాద్రా, నగర్ హవేలీ వేగంగా కొత్త గుర్తింపు పొందుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానించే నగరంగా సిల్వాసా రూపు దిద్దుకుంటోంది. ఈ ప్రాంతంలో నూతన అవకాశాలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ప్రధాని నరేంద్ర మోదీ సిల్వాసాలో నమో ఆస్పత్రిని (తొలి దశ) ప్రారంభించారు. రూ.460 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ 450 పడకల ఆస్పత్రి కేంద్రపాలిత ప్రాంతంలో ఆరోగ్య సంరక్షణ వసతులను విశేషంగా శక్తిమంతం చేస్తుంది. ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యేకించి గిరిజనులకు ఈ ఆస్పత్రి అత్యాధునిక వైద్య సంరక్షణ అందుబాటులోకి తెస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఆధునిక వైద్య సేవలు విశేషంగా విస్తరించాయని ఈ ఆస్పత్రి ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇది కాకుండా సిల్వాసాలో రూ.2580 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి ప్రాజెక్టుల్లో కొన్నింటికి ప్రధాని శంకుస్థాపన చేసి కొన్నింటిని ప్రారంభించారు.

## యుపీఐ చెల్లింపుల్లో అసాధారణ వృద్ధి




గత అయిదు సంవత్సరాల కాలంలో యునిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వేదిక ద్వారా డిజిటల్ చెల్లింపులు నిలకడగా పెరుగుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ ఏడాది జనవరి వరకు 18,120 కోట్ల డిజిటల్ లావాదేవీలు నమోదయ్యాయి. ఆ లావాదేవీల మొత్తం విలువ రూ.2330.72 కోట్లు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో జరిగిన డిజిటల్ లావాదేవీల మొత్తం సంఖ్య 4,370 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. డిజిటల్ లావాదేవీల్లో మోసాలను నిరోధించడానికి ప్రభుత్వం, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆర్‌బిఐ అనేక చర్యలు తీసుకున్నాయి. కస్టమర్ మొబైల్ నంబర్‌కు, డివైస్‌కు మధ్య డివైస్ అనుసంధానత; పిన్ ద్వారా రెండంచెల అథెంటికేషన్, రోజువారీ లావాదేవీల పరిమితుల విధింపు; డిజిటల్ చెల్లింపుల వినియోగంపై పరిమితులు, అదుపుల విధింపు వంటి చర్యలు ఇందులో ఉన్నాయి. మోసాల నివారణ కోసం జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం www.cybercrime.gov.in పోర్టల్‌ను, జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ "1930" ని కూడా ప్రారంభించారు.

## 2,300 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ ఆధునికీకరణ

గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేందుకు అనుకూలంగా 23,000 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌ను ఆధునికీకరించడంలో భారత రైల్వే సఫలీకృతం అయింది. దీంతో మన రైల్వేలు వేగవంతం, సురక్షితం, సమర్థవంతంగా మారాయి. దీనికి తోడు గంటకి 110 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేందుకు అనుకూలంగా మరో 54,337 కిలోమీటర్ల ట్రాక్‌లను ఆధునికీకరించారు. దీంతో ఇప్పుడు దేశంలోని రైల్వే నెట్‌వర్క్‌లో ఐదింట ఒక వంతు హైస్పీడ్ రైళ్లు నడిచేందుకు సంపూర్ణంగా సిద్ధం అయింది. భారతీయ రైల్వేకు చెందిన సెమీ హైస్పీడ్ రైలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ దేశంలో రైల్వే మౌలిక వసతుల మెరుగుదలకు ప్రత్యక్ష ఉదాహరణ.






## గత పదేళ్లలో 66 శాతం పెరిగిన భారత ఆర్థిక వ్యవస్థ

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత ఆర్థిక వ్యవస్థ కొత్త శిఖరాలను తాకింది. 2015-2025 సంవత్సరాల మధ్య కాలంలో 66 శాతం వృద్ధితో 3.8 ట్రిలియన్ డాలర్లకు చేరింది. వికసిత్ భారత్ నిర్మాణం దిశగా ఈ విజయం ఒక పెద్ద అడుగు. ఫిబ్రవరిలో అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) భారత ఆర్థిక వ్యవస్థపై తన అంచనాలు ప్రకటించింది. ఆ నివేదిక ప్రకారం గత పదేళ్ల కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ 66 శాతం వృద్ధిని సాధించింది. ప్రధాని మోదీ ఉపాధి కల్పనపై బడ్జెట్ అనంతర వెబినార్‌లో మాట్లాడుతూ మన ఆర్థిక వ్యవస్థ సాధించిన ఈ వృద్ధి అనేక పెద్ద ఆర్థిక వ్యవస్థలు సాధించిన వృద్ధి కన్నా అధికమని తెలిపారు. భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే రోజు ఎంతో దూరంలో లేదు.

## యమునా నదిపై క్రూయిజ్ పర్యాటకం అభివృద్ధికి ఒప్పందంపై సంతకాలు



భారత అంతర్గత జల మార్గాల సంస్థ (ఐడబ్ల్యూఏఐ) ఇటీవల ఢిల్లీ ప్రభుత్వంలోని కొన్ని శాఖలు, ఏజెన్సీలతో ఒప్పందంపై సంతకాలు చేసింది. ఈ ఒప్పందం ప్రకారం సోనియా విహార్ నుంచి జగత్‌పూర్ మధ్య యమునా నదిపై నాలుగు కిలోమీటర్ల జలమార్గంలో (జాతీయ జలమార్గం 110) క్రూయిజ్ టూరిజంను అభివృద్ధి చేస్తారు. ఈ క్రూయిజ్‌ను ప్రారంభించినట్టయితే ఢిల్లీ వాసులు, రాజధానిని సందర్శించే పర్యాటకులు ఎంతో ఆనందం పొందుతారు. కాలుష్య రహిత జల రవాణా కోసం విద్యుత్, సోలార్ హైబ్రిడ్ పడవలను నడుపుతారు. ప్రతీ పడవ 20-30 మంది ప్రయాణికులను తరలించే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ పడవల్లో బయో టాయ్‌లెట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ వ్యవస్థ, ప్రయాణికుల భద్రత కోసం లైఫ్ జాకెట్లు వంటి వసతులుంటాయి.

## ఖాదీ కళాకారుల పరిహారంలో 20 % వృద్ధి

ఖాదీ కళాకారులకు అందించే పరిహారాన్ని ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 20 శాతం మేరకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం చరఖాపై వడికే ఒక్కో లచ్చాకు కార్మికులకు రూ.12.50 చెల్లిస్తున్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి దీన్ని రూ.2.50 మేరకు పెంచనున్నారు. అంటే ఒక్కో దానిపై రూ.15 పరిహారం లభిస్తుంది. గత 11 సంవత్సరాల కాలంలో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఖాదీ కళాకారులకు అందించే పరిహారాన్ని ప్రభుత్వం 275 శాతం మేరకు పెంచింది. ఇదే సమయంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల విక్రయాలు 5 రెట్లు పెరిగాయి. అంటే రూ.31,000 కోట్ల నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,55,000 కోట్లకు చేరాయి. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభ్ సందర్భంగా రికార్డు స్థాయిలో రూ.12.02 కోట్ల విలువ గల ఖాదీ ఉత్పత్తులు అమ్ముడయ్యాయి.



# భారత మహిళలు
# స్వీయ ఆర్థిక భవిత సృష్టికర్తలు

***మహిళలకు ఆర్థిక సాధికారత లభిస్తే, ఆ ప్రభావం వారి కుటుంబాలనేగాక దేశ ఆర్థిక వ్యవస్థను కూడా పటిష్టం చేస్తుంది. ఈ దృక్పథంతోనే భారత్ గత దశాబ్దంలో ఆర్థిక వ్యవస్థ క్రమబద్ధీకరణ ద్వారా ఒక విస్తృత కార్యక్రమం అమలు చేస్తూ వస్తోంది. ఇందులో భాగంగా మహిళలు ఇప్పుడు సరికొత్త విజయగాథను లిఖిస్తున్నారు. నీతి ఆయోగ్ సహా రుణ పరపతి అంచనాల సంస్థ ట్రాన్స్ యూనియన్ సిబిల్ నిర్వహించిన అధ్యయన నివేదికలు ఈ వాస్తవాన్ని ధ్రువీకరించాయి. ప్రభుత్వ కృషితోపాటు సామాజిక-ఆర్థిక భాగస్వామ్యంతో మహిళలకు కావాల్సిన సేవలన్నీ లభ్యమైనట్లు అవి పేర్కొన్నాయి. తదనుగుణంగా వివిధ రంగాలలో నిర్దిష్ట మెరుగుదల నమోదైందని స్పష్టం చేశాయి. కుటుంబంలోనే కాకుండా సామాజికంగానూ మహిళల పాత్రపై ఈ పరిణామం ప్రత్యక్ష ప్రభావం చూపింది. ఫలితంగా భారత మహిళ నేడు స్వయంప్రతిపత్తి సాధించడంతోపాటు నిర్ణయాత్మక పాత్రను శక్తిమంతంగా పోషిస్తూ ముందడుగు వేస్తోంది...***

దేశంలో ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన అమలుతో మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం బలోపేతమైంది. దీనికితోడు ప్రధానమంత్రి ముద్ర యోజన, స్టాండప్ ఇండియా, స్వయం సహాయ బృందాలు వంటి పథకాలు వారికి మరింత ఆర్థిక సాధికారతనిచ్చాయి. మహిళల కుటుంబ శ్రేయస్సు మెరుగుసహా దేశ ఆర్థిక పునాది పటిష్ఠమయ్యేలా ఈ పథకాలు, కార్యక్రమాలు తోడ్పడగలవని ఇప్పటికే నిరూపితమైంది. ముఖ్యంగా ప్రధానమంత్రి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఆర్థిక వివేచనపరంగా మహిళలకు సాధికారతనిస్తే, విద్య–ఆరోగ్యం–సామాజిక ప్రగతికి కృషి చేసేలా స్వయం సహాయ బృందాలు వారి దృష్టిని ఆకర్షించాయి. రుణ పరపతి సహా విద్యావకాశాల సమాన లభ్యత నేడు మహిళల ఆకాంక్షలను విజయాలుగా మారుస్తోంది. జన్‌ధన్ యోజన ఖాతాలలో 55 శాతానికిపైగా, ప్రధానమంత్రి ముద్ర యోజన కింద దాదాపు 70 శాతం, స్టాండప్ ఇండియా కింద 82 శాతానికిపైగా మహిళలే లబ్ధిదారులు కావడం ఇందుకు నిలువెత్తు నిదర్శనం.




## మూడు రెట్లు పెరిగిన మహిళా రుణ దరఖాస్తుదారుల సంఖ్య



**పెరిగిన రుణ డిమాండ్:** రుణాలు కోరే మహిళల సంఖ్య 2019-2024 మధ్య కాలంలో 3 రెట్లు పెరిగింది. మహిళల స్వేచ్ఛ, ఆర్థిక భాగస్వామ్యంలో పెరుగుదలను ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.

### భారత వృద్ధి పయనంలో మహిళల పాత్ర

*రుణ పరపతిపై స్వీయ పర్యవేక్షణగల మహిళలు (మిలియన్లలో)*




*మూలం: డబ్ల్యుఇపి (నీతి ఆయోగ్), ట్రాన్స్‌యూనియన్ సిబిల్, మైక్రోసేవ్ కన్సల్టింగ్ జాయింట్ రిపోర్ట్*

**గ్రామీణ-పాక్షిక పట్టణ ప్రాంతాలు:** మహిళా రుణగ్రహీతలలో మూడింట రెండు వంతులు మహా నగరేతర ప్రాంతాల వారే. దీన్నిబట్టి పట్టణ కేంద్రాల్లో ఆర్థిక సార్వజనీనత ఏ మేరకు విస్తరించిందో స్పష్టమవుతోంది.

**రుణ పరపతిపై పెరిగిన అవగాహన:** స్వీయ రుణానుసరణలో రాష్ట్రాల్లోని మహా నగరాల మహిళలతో పోలిస్తే నగరేతర ప్రాంతాల వారే మరింత చురుగ్గా ఉంటున్నారు.


**స్వీయ పర్యవేక్షణ మెరుగుదల:** మహా నగర ప్రాంతాల్లో స్వీయ పర్యవేక్షణ స్థాయి మెరుగుదల 30 శాతం కాగా, నగరేతర ప్రాంతాల్లో 48 శాతంగా ఉంది. చిన్న పట్టణాల్లోని మహిళల్లో ఆర్థిక వివేచన, బాధ్యతల పరంగా మార్పును ఈ పరిణామం ప్రతిబింబిస్తోంది.

## మహిళా రుణగ్రహీతల రుణ పరపతి మెరుగుదల

మహిళా రుణగ్రహీతల రుణ పరపతి మెరుగుదల **62%**

**రుణ పరపతి సంబంధిత విశిష్ట పద్ధతుల నిరంతర అనుసరణ ద్వారా క్రియాశీల రుణ నిర్వహణ సామర్థ్యాన్ని ఇది సూచిస్తుంది. మహిళా రుణగ్రహీతలు తమ రుణ పరపతి స్థాయి పెంచుకోవడానికి ఇది తోడ్పడుతుంది.**

**ప్రాంతీయ రుణాలు:** స్వీయ రుణ పర్యవేక్షణ సామర్థ్యంగల 1.02 కోట్లమంది మహిళలతో దక్షిణాది రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. చురుకైన మహిళా రుణగ్రహీతల సంఖ్య రీత్యా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి.




మూలం: డబ్ల్యుఇపి (నీతి ఆయోగ్), ట్రాన్స్‌యూనియన్ సిబిల్, మైక్రోసేవ్ కన్సల్టింగ్ జాయింట్ రిపోర్ట్

జనాభాలోని మహిళల సంపూర్ణ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోగల దేశం ప్రపంచ వేదికపై తన స్థాయిని పెంచుకోవడమేగాక పెట్టుబడులను ఆకర్షిస్తూ, అంతర్జాతీయ సహకార విస్తృతికి దోహదపడగలదు.


దేశంలో సాధికారత పథకాలు 2014కు ముందు విపరీత జాప్యానికి, వ్యవస్థాగత ఉదాసీనతకు బలయ్యాయి. అయితే, కొత్త నాయకత్వం మహిళా సాధికారత, సార్వజనీనతపై తనదైన దృక్కోణం, పనితీరుతో వాటిని ఫైళ్లు, హామీల గడప దాటించి సాకారం చేసింది. మహిళలు ఇప్పుడు రుణగ్రహీతలుగానే కాకుండా ఆర్థిక ప్రగతికి సారథులుగా ఎదుగుతున్నారు. లక్ష్యనిర్దేశిత కార్యకలాపాలతో మరింత ఆర్థిక స్వాతంత్ర్యం సాధించి, వ్యవస్థాపన అవకాశాల విస్తృతితోపాటు రుణార్హతను మెరుగుపరచుకున్నారు.

## పెరిగిన 'జడ్' తరం వాటా

రుణ పరపతిపై స్వీయ పర్యవేక్షణలో 'జడ్' తరం మహిళల వాటా




## అత్యంత సమతుల రుణ వివేచన




మూలం: డబ్ల్యుఇపి (నీతి ఆయోగ్), ట్రాన్స్‌యూనియన్ సిబిల్, మైక్రోసేవ్ కన్సల్టింగ్ జాయింట్ రిపోర్ట్

మహిళల నేతృత్వంలోని 'ఎంఎస్ఎంఇ'లు భారత పారిశ్రామిక పునాదిని వైవిధ్యీకరించడం ద్వారా సరఫరా వ్యవస్థలను, ఎగుమతి సామర్థ్యాన్ని కూడా మెరుగుపరిచాయి.



## సమకూరిన ఇతర ప్రయోజనాలు

**కుటుంబ సంక్షేమం మెరుగుదల:** మెరుగైన జీవన ప్రమాణాలు, భవిష్యత్తరం అవకాశాల వల్ల కుటుంబ సంక్షేమం మెరుగుపడింది.

**ఆర్థిక పటుత్వం:** ఆర్థిక ఒడుదొడుకులు, మాంద్యాలను తట్టుకుంటూ బలమైన, పుంజుకోగల ఆర్థిక పునాదికి విభిన్న భాగస్వామ్యం దోహదం చేస్తుంది.

**వ్యవస్థాపన పురోగమనం:** వివిధ రంగాలలో ఆవిష్కరణలు, ఉద్యోగ సృష్టి, వైవిధ్యీకరణకు ప్రోత్సాహం లభిస్తుంది.

**విధానపరమైన ప్రగతి:** ఆర్థిక రంగాలలో మహిళలు సాధించే విజయం అణగారిన వర్గాలకు తగినన్ని అవకాశాలు కల్పిస్తూ, మరింత సమగ్ర విధానాల రూపకల్పన దిశగా విధాన నిర్ణేతలకు ప్రేరణనిస్తుంది.

**అంతర్జాతీయ పోటీతత్వం:** జనాభాలోని మహిళల సంపూర్ణ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోగల దేశం ప్రపంచ వేదికపై పోటీతత్వాన్ని పెంచుకోవడమేగాక పెట్టుబడులను ఆకర్షిస్తూ, అంతర్జాతీయ సహకార విస్తృతికి తోడ్పడగలదు.

ఇది సహజంగానే భారత ఆర్థిక పురోగమనం సహా అంతర్జాతీయ పోటీ తత్వాన్ని గణనీయంగా మెరుగుపరచింది.

కేంద్ర ప్రభుత్వ విధానాలలో నారీశక్తి పాత్ర పెరుగుతుండటం దేశ ఆర్థిక పురోగమనంలో కీలక పరిణామం. నీతి ఆయోగ్, రుణ పరపతి అంచనాల సంస్థ ట్రాన్స్ యూనియన్ సిబిల్ 2024 మార్చి నెలలో నిర్వహించిన అధ్యయనాలు ఈ వాస్తవాన్ని ధ్రువీకరించాయి. ఈ మేరకు "రుణగ్రహీతల నుంచి నిర్మాతల స్థాయికి: భారత ఆర్థిక వృద్ధి పయనంలో మహిళల పాత్ర" శీర్షికతో విడుదల చేసిన నివేదిక ప్రకారం- ఒకనాటి బలహీన మహిళా కార్మికశక్తి నేడు బలమైన ఆర్థిక మూలస్తంభంగా ఆవిర్భవించి, దేశాభివృద్ధిలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని మహిళా కేంద్రక విధానాలే ఈ విజయగాథకు ఇతివృత్తాలు. దేశ ఆర్థిక ప్రగతిలో ప్రధాన మాధ్యమంగా వారి పాత్రను ఇవి సుస్థిరం చేస్తున్నాయి. సాధికారతకు అతీతమైన ఈ మార్పు భారత్ ఆర్థిక శక్తిని పునర్నిర్వచించింది. ఆ మేరకు మహిళలు నేడు రుణ వినియోగదారులుగా మిగిలిపోకుండా ఆర్థిక అవగాహన, రుణ వివేచనగల భాగస్వాములుగా పరిణామం చెందడంతోపాటు దేశ ప్రగతి పయనం సాఫీగా సాగడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

# రైతుల కోసం ఇ-నామ్
## ఒకే దేశం - ఒకే మార్కెట్



*ఉత్తరప్రదేశ్ రైతు రామ్‌కిషోర్ లోగడ తాను పండించిన బంగాళాదుంపల విక్రయం కోసం సమీపంలోని మండీకి వెళ్లేవాడు. అదృష్టం బాగుంటే- అతనికి గిట్టుబాటు ధర లభించేది.. లేదంటే దళారీ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి తప్పేది కాదు. కానీ, ఇప్పుడతడు తానున్న చోటనుంచే హర్యానా, పంజాబ్... ఢిల్లీ దాకా వివిధ మార్కెట్లలో తన పంటకు లభించే ధరను మొబైల్ ఫోన్‌లో చూసుకోగలడు. మరోవైపు దేశవ్యాప్తంగాగల వ్యాపారులు ఈ పంట కొనుగోలుకు తమ ధరను ప్రతిపాదించవచ్చు. వాటన్నిటినీ బేరీజు వేసుకుని, అత్యుత్తమ ధర లభించే మార్కెట్‌ను అతడు ఎంపిక చేసుకోగలడు. రామ్‌కిషోర్ తన ఉత్పత్తులను విక్రయించుకోవడంలో ఈ వేదిక అతనికి సాధికారతనిచ్చింది. రైతుల ఆదాయం పెంపులో ఇ-నామ్ నేడొక కీలక ఉపకరణంగా రూపొందింది.*

భారత స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో వ్యవసాయ రంగం వాటా 18 శాతానికిపైగా ఉండటంతోపాటు దాదాపు సగం జనాభాకు ఉపాధి కల్పిస్తోంది. ఏటా పంట ఏపుగా ఎదిగి, దిగుబడి పెరిగి, గిట్టుబాటు ధర లభిస్తే జీవనం బాగుపడుతుందని ఆశించే రైతన్న నిరంతర కృషే ఈ బలమైన గణాంకాలకు మూలం.

అన్నదాత ఆశలకు ఊపిరిపోస్తూ 2016 ఏప్రిల్ 14న 'ఇ-నామ్' రూపంలో 'జాతీయ వ్యవసాయ మార్కెట్' రూపుదిద్దుకుంది. 'ఒకే దేశం-ఒకే వ్యవసాయ మార్కెట్' భావన ప్రాతిపదికగా ఇది ఏర్పాటైంది. వ్యవసాయ ఉత్పత్తుల పోటీ మార్కెట్ ప్రయోజనం దళారులకు కాకుండా దేశంలోని ఆహారోత్పత్తిదారులకు నేరుగా చేరేలా చూడటం దీని లక్ష్యం. తదనుగుణంగా మొత్తం 21 మార్కెట్లను ఈ వేదికతో అనుసంధానిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఇ-నామ్'కు శ్రీకారం చుట్టారు. వాస్తవానికి ఇది రైతుకు గిట్టుబాటు ధర లభించేలా తోడ్పడే ఆన్‌లైన్ వాణిజ్య వేదిక. 'ఇ-నామ్' వేదికపై వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్లను డిజిటల్ మాధ్యమం ద్వారా అనుసంధానించారు. దీనివల్ల రైతు తన పంటను అత్యధిక ధర, అత్యధిక బిడ్ వచ్చే చోట అమ్ముకోవచ్చు. దేశంలోని 27 రాష్ట్రాల పరిధిలోగల 1,466 మార్కెట్లు ఈ వేదికతో అనుసంధానం అయ్యాయి. తద్వారా 231 రకాల వ్యవసాయ ఉత్పత్తులు స్థిర ప్రమాణం ప్రాతిపదికన అమ్ముడవుతుండగా, ఈ వేదికపై రూ.4 లక్షల కోట్లకుపైగా టర్నోవర్ నమోదైంది.●

### 'ఇ-నామ్'తో అంతర్రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ల సౌలభ్యం

అంతర్రాష్ట్ర, అంతర-మార్కెట్ వాణిజ్యంలో రవాణా సంబంధిత సదుపాయాలే రైతులకు అతిపెద్ద అవరోధం. ఈ అడ్డంకిని తొలగించడంతోపాటు ఈ వేదికను మరింత సమర్థంగా రూపొందిస్తూ 'ఇ-నామ్ 2.0'గా దీన్ని ఉన్నతీకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇది మరింత దృఢమైనదేగాక వినియోగదారు హితం, సార్వజనీనం, సరళం, సార్వత్రిక నెట్‌వర్క్‌కు అనుగుణమైనదిగా ఉంటుంది. రవాణా సేవా ప్రదాతలు సహా బ్యాంక్ ఖాతా ధ్రువీకరణ, ఆధార్ సహిత 'ఇ-కెవైసి' తనిఖీ సదుపాయంతో ఇది అందుబాటులో ఉంటుంది.

### రైతుల కోసం ఇప్పుడు 5.5 రెట్ల అధిక బడ్జెట్

| | |
|---|---|
| 2013-14 | ₹22,000 కోట్లు |
| 2024-25 | ₹1,23,000 కోట్లు |

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి 28వ తేదీదాకా గణాంకాలు






'ఇ-నామ్' వేదికతో అనుసంధానితులు వీరే

| | |
|---|---|
| రాష్ట్రాలు | 27 |
| వ్యాపారులు | 2,64,111 |
| కమీషన్ ఏజెంట్లు | 1,14,942 |
| సేవా ప్రదాతలు | 79 |
| రైతు ఉత్పత్తిదారు సంస్థలు | 4,389 |
| రైతులు | 1,78,77,555 |

మొత్తం **1,82,61,076**


భాగస్వాములతో బడ్జెట్ అనంతర చర్చలు

# వికసిత భారత్

## సాకార పథం

***కాలం చెల్లిన పాత సంప్రదాయాలకు చెల్లుచీటీ రాయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సిద్ధహస్తులు. అందుకే, దేశ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ విధానాలను సంకల్పాలుగా మార్చాలని ఆయన కృతనిశ్చయం పూనారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న మూస పద్ధతులకు స్వస్తి చెప్పడం ద్వారా సరికొత్త ప్రమాణాలకు నాంది పలికారు. కాబట్టే, భారత్ ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశంగా రూపొందే మార్గంలో పయనిస్తోంది. ఈ క్రమంలో బడ్జెట్ సమర్పణను ఒక నెల ముందుకు తీసుకెళ్లడం లేదా బడ్జెట్ సంకల్పాల సాకారానికి చొరవ చూపడం వంటి కొత్త ప్రమాణాలను ఆయన నెలకొల్పారు. అంతేగాక దేశంలోని చిట్టచివరి పౌరుడికీ ప్రత్యక్ష లబ్ధిని చేరువ చేసే లక్ష్యంతో బడ్జెట్ అనంతర వెబినార్ల ద్వారా భాగస్వాముల అనుసంధానం ద్వారా సరికొత్త సంప్రదాయానికీ శ్రీకారం చుట్టారు. ఈ మేరకు భాగస్వాములతో వరుసగా 5వ సారి బడ్జెట్ అనంతర చర్చల్లో భాగంగా 2021లో ఆయన 4 వెబినార్ల ద్వారా నేరుగా వారితో సంభాషించారు...***

భారత్ గడచిన పదేళ్లుగా సంస్కరణలు, ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకత, సమ్మిళిత ప్రగతి తదితరాలపై తన నిబద్ధతను నిరంతరం చాటుకుంటోంది. అదేవిధంగా ఈసారి కూడా విధానాల కొనసాగింపుతోపాటు వికసిత భారత్ దృక్కోణాన్ని కూడా సార్వత్రిక బడ్జెట్ స్పష్టంగా ప్రతిబింబించింది. అటుపైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్చి 1 నుంచే బడ్జెట్ వెబినార్ల ద్వారా వివిధ రంగాల భాగస్వాములతో చర్చలు ప్రారంభించారు. సకాలంలో పథకాల అమలు ద్వారా ప్రతి పేదకూ ప్రయోజనాలు చేకూర్చే లక్ష్యంతో వ్యవసాయం, ఉపాధి, పరిశ్రమలు-వాణిజ్యం, విద్య, ఆరోగ్యం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు వంటి పలు అంశాలపై వెబినార్లు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా వ్యవసాయం-గ్రామీణ సౌభాగ్యంపై నిర్వహించిన వెబినార్‌లో- వ్యవసాయ రంగాన్ని దేశ ప్రగతికి తొలి చోదకంగా ఆయన అభివర్ణించారు. అలాగే గ్రామీణ సౌభాగ్యానికిగల ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తూ ఈ దిశగా గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వ కృషితోపాటు 2025-26 బడ్జెట్ నిర్దేశాల అమలుపై తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. సూక్ష్మ-చిన్న-మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) రంగంపై నిర్వహించిన వెబినార్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ- గత 10 సంవత్సరాలలో సంస్కరణలు, ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకత, సమ్మిళిత ప్రగతిపై భారత్ తన నిబద్ధతను నిరంతరం చాటుకుంటూ వచ్చిందని గుర్తుచేశారు. ఈ అవిరామ కృషి ఫలితంగానే నేడు భారత్‌తో ఆర్థిక భాగస్వామ్యం బలోపేతానికి



ప్రపంచంలోని ప్రతి దేశం సిద్ధంగా ఉంది. ఈ కొనసాగింపు భవిష్యత్తులో మరింత వేగం పుంజుకోగలదని తయారీ-ఎగుమతి రంగాల్లోని ప్రతి భాగస్వామికీ ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ఉపాధి కల్పన ప్రాథమ్యంతో బడ్జెట్ కేటాయింపులపై చర్చిస్తూ- పౌర సంపద వృద్ధిలో పెట్టుబడి విధానానికి విద్య, నైపుణ్యం, ఆరోగ్య రంగాలు మూడు మూలస్తంభాలని ప్రధానమంత్రి అన్నారు. ఈ మేరకు "పౌరులు-ఆర్థిక వ్యవస్థ-ఆవిష్కరణలలో పెట్టుబడి" అంశంపై నిర్వహించిన వెబినార్‌లో మాట్లాడుతూ- ఇది వికసిత భారత్ భవిష్యత్ ప్రణాళికను నిర్వచించే ఇతివృత్తమని ఆయన స్పష్టం చేశారు.

ఈ వెబినార్ ద్వారా ప్రత్యక్ష చర్చల్లో భాగంగా- వివిధ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు, వాటి ప్రభావశీల అమలును ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ దిశగా గత పదేళ్లలో ప్రభుత్వ కృషిని కూడా విశదీకరించారు. వెబినార్ల ద్వారా భాగస్వాములతో ఆయన చర్చల సారాంశాన్ని సంక్షిప్తంగా అవలోకిద్దాం...

## వ్యవసాయం-గ్రామీణ సౌభాగ్యం

### భారత్ అభివృద్ధికి బాటలు పరుస్తాయి

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తావిస్తూ- ఈ పథకం 6 సంవత్సరాల కిందట అమలులోకి వచ్చిందని చెప్పారు.

**₹3.75** **లక్షల కోట్లదాకా నిధులు ఈ పథకం ద్వారా దేశంలోని అన్నదాతలకు అందాయి. అమలులోకి వచ్చిందని చెప్పారు.**

దాదాపు 11 కోట్ల మంది రైతుల ఖాతాలకు ఈ మొత్తం నేరుగా బదిలీ అయింది.



**బడ్జెట్‌లో ప్రకటించిన ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన గురించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావిస్తూ- దీనికింద దేశంలోని**

**100** అత్యల్ప వ్యవసాయ ఉత్పాదకతగల జిల్లాల అభివృద్ధిపై దృష్టి సారిస్తామని తెలిపారు..

**ఈ 100 జిల్లాల్లోని రైతుల ఆదాయం పెంచడంలో ఈ పథకం ఎంతగానో తోడ్పడుతుంది.**

దేశంలో 10-11 ఏళ్ల కిందట వ్యవసాయోత్పత్తి దాదాపు 265 మిలియన్ టన్నులు కాగా, తమ ప్రభుత్వ నిరంతర కృషి ఫలితంగా 330 మిలియన్ టన్నులకు పెరిగిందని ఆయన వివరించారు. అలాగే ఉద్యాన పంటల ఉత్పత్తి 350 మిలియన్ టన్నులకు పెరిగిందని, ఇదంతా 'విత్తనం నుంచి విపణి దాకా' అనే ప్రభుత్వ దృక్పథంతో ఒనగూడిన ఫలితమని స్పష్టం చేశారు.

పప్పుధాన్యాల ఉత్పత్తి అంశాన్ని ప్రస్తావిస్తూ- దేశీయ వినియోగంలో 20 శాతం కోసం నేటికీ విదేశాలపై ఆధారపడాల్సి వస్తున్నదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అయితే, పప్పుధాన్యాల దిగుబడి పెంచే కృషి ఫలించి ఇప్పుడు కంది, పెసర ఉత్పత్తిలో దేశం స్వయంసమృద్ధి సాధించిందని చెప్పారు.

*సంపన్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్ కృషిని వివరిస్తూ... ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకం కింద కోట్లాది పేదలకు ఇళ్లు కేటాయిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. అలాగే స్వామిత్వ పథకం ద్వారా ఆస్తి యజమానులకు 'రికార్డ్ ఆఫ్ రైట్స్' పేరిట హక్కు ధ్రువీకరణ పత్రాల జారీ పూర్తయిందని తెలిపారు. మరోవైపు 3 కోట్ల మంది మహిళలను 'లక్షాధికారి సోదరీమణులు'గా మార్చాలన్న లక్ష్యం కింద 1.25 కోట్ల మందికిపైగా ఆ స్థాయికి చేరారని పేర్కొన్నారు.*

- కొత్త వంగడాల రూపకల్పనపై మాట్లాడుతూ- భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్) ఇందుకోసం గత దశాబ్దంలో ఆధునిక పరికరాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దీనివల్ల 2014-2024 మధ్య తృణధాన్యాలు, నూనెగింజలు, పప్పుధాన్యాలు, పశుగ్రాసం, చెరకు వంటి వివిధ పంటలకు సంబంధించి 2,900కు పైగా కొత్త రకాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు.
- స్వాతంత్ర్యానంతరం మత్స్య రంగం కోసం అత్యంత భారీ పెట్టుబడితో 2019లో ప్రారంభించిన 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన'ను ప్రస్తావిస్తూ- ఈ రంగంలో ఉత్పత్తి, ఉత్పాదకత, నిర్వహణ మెరుగుదలకు ఇది ఎంతగానో దోహదం చేసిందని, దేశంలో నేడు చేపల ఉత్పత్తి-ఎగుమతులు కూడా రెట్టింపయ్యాయని వివరించారు.



# ఉపాధి, విద్య,
## ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థ

***ఏ దేశ ఆర్థిక వ్యవస్థలోనైనా మెరుగైన విద్య, బలమైన ఆరోగ్య వ్యవస్థ, విస్తృత ఉపాధి అవకాశాలే అత్యంత కీలకాంశాలు. అందుకే- మౌలిక సదుపాయాలు, పరిశ్రమలలో పెట్టుబడులకు ఎంత ప్రాధాన్యమిచ్చామో... పౌరులు, ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణలకూ అంతే ప్రాముఖ్యమిచ్చామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈ రంగాలకు సంబంధించిన ప్రతి అంశంపై ఆయన తన ఆలోచనలను ప్రజలతో పంచుకున్నారు...***



- సామర్థ్య వికాసంతోపాటు ప్రతిభకు పదును పెట్టే దిశగా కృషి కొనసాగుతోంది. దేశ పురోగమనానికి ఈ కృషి పునాది కాగలదు.
- సామాన్య ప్రజానీకానికి సంబంధించి పెట్టుబడి దృక్పథానికి విద్య, నైపుణ్యం, ఆరోగ్య సంరక్షణ మూడు ముఖ్యమైన మూలస్తంభాలు!
- జాతీయ విద్యా విధానం, 'ఐఐటీ'ల విస్తరణ, విద్యా వ్యవస్థలో సాంకేతికత ఏకీకరణ, సంపూర్ణ సామర్థ్యంతో కృత్రిమ మేధ వినియోగం వగైరాలపై కృషి కొనసాగుతోంది. పాఠ్య పుస్తకాల డిజిటలీకరణ సహా 22 భారతీయ భాషలలో బోధన సామగ్రి సమకూర్చే పనులు ఉద్యమంలా సాగుతున్నాయి.

**3 కోట్ల మందికి పైగా యువత 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం ద్వారా నైపుణ్య శిక్షణ పొందారు.**

- దేశవ్యాప్తంగా వెయ్యికిపైగా 'ఐటీఐ'ల ఉన్నతీకరణ, 5 అత్యున్నత నైపుణ్య కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం.
- పారిశ్రామిక రంగం అవసరాలను తీర్చగలిగేలా యువతకు శిక్షణనివ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం.
- యువతరానికి ఆచరణాత్మక నైపుణ్యంతోపాటు కొత్త అవకాశాల కల్పన ధ్యేయంగా ప్రభుత్వం 'పిఎం ఇంటర్న్‌షిప్' పథకాన్ని ప్రారంభించింది.
- వైద్య కళాశాలల్లో 10,000 అదనపు సీట్ల లభ్యతపై ప్రకటన... మరో ఐదేళ్లలో అదనంగా 75,000 సీట్ల జోడింపు లక్ష్యం. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దూరవైద్య (టెలి మెడిసిన్) సౌకర్యం విస్తరణ.
- కేన్సర్ పీడితులకు రోజువారీ (డే-కేర్) చికిత్స కేంద్రం ఏర్పాటు, డిజిటల్ ఆరోగ్య సంరక్షణ ద్వారా చివరి అంచెదాకా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవల ప్రదానానికి కృషి కొనసాగింపు.



- దేశంలో 2047 నాటికి పట్టణ జనాభా దాదాపు 90 కోట్లకు చేరగలదని అంచనా. ఈ నేపథ్యంలో ప్రణాళికబద్ధ పట్టణీకరణ అవశ్యం. ఇందుకోసం రూ.లక్ష కోట్లతో 'పట్టణ భవిష్య నిధి' (అర్బన్ చాలెంజ్ ఫండ్) సృష్టి కార్యక్రమం ప్రారంభం.
- స్థూల దేశీయోత్పత్తిలో పర్యాటక రంగం వాటా 10 శాతందాకా ఉంటుందన్న అంచనా నేపథ్యంలో కోట్లాది యువతకు ఉపాధి కల్పించే సామర్థ్యం ఈ రంగానికి ఉంది. అందుకే, జాతీయ-అంతర్జాతీయ పర్యాటకాన్ని ప్రోత్సహించే దిశగా తాజా బడ్జెట్ అనేక నిర్ణయాలను ప్రకటించింది.

**50 పర్యాటక ప్రదేశాల అభివృద్ధి ప్రణాళికతో పర్యాటక రంగ ప్రగతిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఈ ప్రదేశాల్లోని హోటళ్లకు మౌలిక సదుపాయాల హోదా కల్పిస్తుంది. తద్వారా పర్యాటక రంగ ప్రగతికి మార్గం సుగమమై, స్థానిక ఉపాధికి ఇతోధికంగా తోడ్పడుతుంది.**

- 'భారత్‌లో ఉపశమనం' (హీల్ ఇన్ ఇండియా), 'బుద్ధ భూమి' (ల్యాండ్ ఆఫ్ బుద్ధ) కార్యక్రమాల అమలుతో ప్రపంచవ్యాప్త పర్యాటకులు ఆకర్షితులవుతున్నారు.
- కృత్రిమ మేధ పరిజ్ఞానం (ఏఐ) భారత ఆర్థిక వ్యవస్థకు రూ.లక్షల కోట్ల విలువను జోడించగలదు. అందుకే, 'ఏఐ' ఆధారిత విద్య-పరిశోధనల కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించింది.
- 'ఏఐ' సామర్థ్యాల అభివృద్ధి లక్ష్యంగా 'నేషనల్ లార్జ్ లాంగ్వేజ్' నమూనాలను భారత్ రూపొందిస్తోంది.
- భారత్ నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద అంకురావరణ వ్యవస్థ కాగా, పరిశోధన-ఆవిష్కరణల మెరుగుకు రూ.1 లక్ష కోట్ల మూలనిధి ఏర్పాటుకు బడ్జెట్ ఆమోదం లభించింది.
- 'ఐఐటీ', 'ఐఐఎస్‌సి'లలో 10 వేల పరిశోధన సభ్యత్వాల కల్పనతో పరిశోధనలకు ప్రోత్సాహం లభించడం ద్వారా ప్రతిభావంతులైన యువతకు అవకాశాలు అందివస్తాయి.

# ఆర్థిక వ్యవస్థ పురోగమన సారథులు 'ఎంఎస్ఎంఇ'లే!

***తయారీ-ఎగుమతులు-అణుశక్తి కార్యక్రమం-నియంత్రణ-పెట్టుబడి-వాణిజ్య సౌలభ్యం అంశాలపై నిర్వహించిన వెబినార్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ... సూక్ష్మ-చిన్న-మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఇ)లను దేశ ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి సారథులుగా అభివర్ణించారు. ఈ రంగంలో ప్రగతి కోసం 10 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం చేసిన కృషిని ఆయన పునరుద్ఘాటించారు. కొత్త బడ్జెట్లో కేటాయింపులతో ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాలన్న తన సంకల్పాన్ని స్పష్టం చేశారు.***





దేశ ప్రగతిలో భాగంగా పరిశ్రమలు సాహసోపేత నిర్ణయాలతో తయారీ, ఎగుమతి రంగాల్లో కొత్త మార్గాలను అన్వేషించాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు.

ఆదాయపు పన్ను నిబంధనలను ప్రభుత్వం సరళీకరించింది. దీంతోపాటు 'జన్ విశ్వాస్ 2.0' బిల్లు రూపకల్పనకు కృషి చేస్తోంది.

**40,000**

**కుపైగా నిబంధనల తొలగింపు... కేంద్ర, రాష్ట్ర స్థాయులలో వాణిజ్య సౌలభ్య కల్పన.**

ఆర్థికేతర రంగంలో నిబంధనల సమీక్షకు కమిటీ ఏర్పాటు.... తద్వారా ఆధునికం, సరళం, ప్రజాహితం, విశ్వసనీయత ప్రాతిపదికగలవిగా వాటిని మార్చే వీలుంటుంది.

- కోవిడ్ మహమ్మారి ఫలితంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించిన నేపథ్యంలో ప్రపంచ వృద్ధి వేగం పుంజుకునేందుకు భారత్ ఇతోధికంగా తోడ్పడింది.
- ఉత్పత్తి సంధానిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం ద్వారా దేశంలో ప్రస్తుతం 14 రంగాలు ప్రయోజనం పొందుతున్నాయి. ఈ పథకం కింద మొత్తం 750కిపైగా యూనిట్లకు ఆమోదం లభించింది.
- ఫలితంగా రూ.1.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు రావడమేగాక రూ.13 లక్షల కోట్లకుపైగా ఉత్పత్తి, రూ.5 లక్షల కోట్లకుపైగా విలువైన ఎగుమతులు సాధ్యమయ్యాయి.



- కేంద్ర ప్రభుత్వం 14 ఏళ్ల తర్వాత 2020లో 'ఎంఎస్ఎంఇ'ల నిర్వచనం సవరణకు కీలక నిర్ణయం తీసుకోవడంతో కొత్త రంగాల్లోకి వెళ్తే ప్రభుత్వ ప్రయోజనాలు నష్టపోతామనే భయం సమసిపోయింది.



**దేశంలో 'ఎంఎస్ఎంఇ'ల సంఖ్య 6 కోట్లు దాటిన నేపథ్యంలో కోట్లాది మందికి మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి.**

- పదేళ్ల కిందట 'ఎంఎస్ఎంఇ'లకు లభించిన రుణాల విలువ దాదాపు రూ.12 లక్షల కోట్లు కాగా, ఇప్పుడది రూ.30 లక్షల కోట్ల స్థాయిని అధిగమించింది.
- ఈ రంగానికి రుణ హామీ రక్షణను రెట్టింపు చేస్తున్నట్లు తాజా బడ్జెట్‌లో ప్రకటించిన ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.20 కోట్లకు పెంచింది.
- నిర్వహణ మూలధన అవసరాలు తీర్చేందుకు రూ.5 లక్షల పరిమితితో అనుకూలీకృత రుణ కార్డులు జారీ అవుతాయి.
- హామీరహిత రుణ సౌలభ్యం కల్పించే 'పిఎం ముద్ర' వంటి పథకాలు కూడా గత 10 సంవత్సరాలుగా చిన్న పరిశ్రమలకు ఎంతో చేయూతనిచ్చాయి.

**5 లక్షల మంది తొలి వ్యవస్థాపకులైన మహిళలు, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) వర్గాల వారికి రూ.2 కోట్లదాకా రుణం లభిస్తుంది.**









# వాణిజ్యామృత ధారావాహిని 'ముద్ర'

*ఓ దశాబ్దం కిందట ప్రారంభమైన 'ముద్ర' యోజన ఇప్పటిదాకా 52 కోట్లకుపైగా రుణాలను ఆమోదించి, రూ.33 లక్షల కోట్లకుపైగా నిధులను పంపిణీ చేసింది. తద్వారా యువత, మహిళలు, వెనుకబడిన, అణగారిన వర్గాలవారికి వ్యవస్థాపకులుగా మారే అవకాశం కల్పించింది. లోగడ బలహీనులనే ముద్రకు గురైన వర్గాలకుగల వ్యవస్థాపక సామర్థ్యంపై నమ్మకాన్ని చాటే గాథ 'ముద్ర' యోజన. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పరిణామశీల పథకం దళారుల బారినుంచి ప్రజలను విముక్తం చేసింది. ఆర్థిక వనరులతో సాధికారత కల్పించి ఆర్థికంగా-సామాజికంగా వారిని బలోపేతం చేసింది. ఇప్పుడిక తదుపరి కర్తవ్యంలో భాగంగా వికసిత భారత్ స్వప్న సాకారానికి బలమైన పునాది వేస్తోంది....*




## వినీత కలలకు రెక్కలు తొడిగిన ముద్ర యోజన

జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలలుగన్న మహిళల్లో వినీత దేవ్‌నాథ్ ఒకరు. కానీ, ఆర్థిక సహాయం అందని కారణంగా తన కలను నిజం చేసుకునే అవకాశం ఆమెకు లభించలేదు. అయినప్పటికీ, పట్టు



తయారీలో నిపుణురాలైన వినీత ఎలాగైనా ఈ రంగంలో తన ప్రతిభను చాటుకోవాలని కృతనిశ్చయం పూనింది. ఆ సమయంలోనే ప్రధానమంత్రి ముద్ర యోజన (పిఎంఎంవై) గురించి టీవీ కథనాల ద్వారా తెలుసుకుంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ తక్షణం బ్యాంకును ఆశ్రయించి, 'పిఎంఎంవై' ద్వారా సులభ రుణం పొంది, రూ.1.99 లక్షలతో సొంత వ్యాపారానికి శ్రీకారం చుట్టింది. ఈ కృషి ఫలితం ఇవ్వడంతో వినీత మరోసారి రూ.4 లక్షల రుణం తీసుకుని, వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరించింది. ఆ విధంగా ఇవాళ విజయవంతమైన వ్యవస్థాపకురాలుగా నిలదొక్కుకుంది. ఇప్పుడామె అస్సాం రాష్ట్రానికి ప్రత్యేకమైన మేఖల, రిహా-సాదర్ పట్టుచీరల ఉత్పత్తి-వ్యాపారంలో దూసుకెళ్తోంది.

## రోజుకూలీ నుంచి పిండిమిల్లు యజమానిదాకా...

తమిళనాడు వాస్తవ్యురాలు సరస్వతి ఒక పిండి మిల్లులో రోజుకూలీగా జీవనం సాగించేది. సొంతంగా పిండి మిల్లు ప్రారంభించాలనే ఆకాంక్ష



బలీయంగా ఉన్నప్పటికీ, డబ్బు కొరత ఆమెను వెనక్కు లాగింది. ఓబీసీ వర్గానికి చెందిన సరస్వతికి 2022లో 'పిఎంఎంవై' గురించి తెలిసింది. పిండి మిల్లు స్థాపనకు అవసరమైన వ్యయంపై వాకబు చేయగా రూ.5 లక్షలలోపు సరిపోతుందని తెలిసింది. సరస్వతి వెంటనే రెడ్ హిల్స్‌లో గల ఇండియన్ బ్యాంక్ శాఖకు దరఖాస్తు చేసుకుని రూ.4.86 లక్షల రుణం పొంది 'తిరునావుక్కరసు' పిండిమిల్లుకు యజమానిగా కొత్త పాత్రలోకి మారింది. ఇలా తన కలను సాకారం చేసుకున్న సరస్వతి ఇప్పుడు రోజుకూలీ లేదా చిరుద్యోగి కాదు... ఉద్యోగ ప్రదాతగా తన మిల్లులో మరో నలుగురికి ఉపాధి కల్పించింది.








దేశంలో వ్యవస్థాపన ఆవరణాన్ని మొత్తంగా మార్చేసిన ఇలాంటి లక్షలాది విజయగాథలు నేడు నలుమూలలా వినిపిస్తున్నాయి. పేద కార్మికుల ఆర్థికాభ్యున్నతి లక్ష్యంగా ముద్ర యోజన ఒక ఉద్యమంలా రూపొందడాన్ని ఈ పరిణామం ప్రస్ఫుటం చేస్తోంది. ఈ దార్శనికతకు మద్దతుగా సంప్రదాయ పాలనకు మించి విస్తరించిన కొత్త ఆర్థిక చట్రాన్ని ప్రభుత్వం రూపొందించింది. విద్యావంతులైన యువత సహా ఔత్సాహిక వ్యవస్థాపకుల తరానికి నిధులు


**పిఎం ముద్ర యోజనలో లబ్ధిదారుల భాగస్వామ్యం**

**రుణాల సంఖ్య**




**'తరుణ్ ప్లస్' కేటగిరీ ఇటీవలే ప్రారంభం**

**మంజూరు చేసిన ముద్ర రుణ మొత్తాలు**




**మంజూరు చేసిన ముద్ర రుణ మొత్తాలు**

| | |
|---|---|
| శిశు విభాగం | 11,68,019+ |
| కిశోర్ విభాగం | 13,39,994+ |
| తరుణ్ విభాగం | 8,08,541+ |
| తరుణ్ ప్లస్ విభాగం | 2,818 |

* మొత్తాలు రూ.కోట్లలో

గణాంకాలు: 2025 ఫిబ్రవరి 28 వరకు




సమకూర్చి వారి కలల సాకారానికి దోహదం చేసేలా దీన్ని తీర్చిదిద్దింది.

సమ్మిళిత అభివృద్ధి, అత్యంత అణగారిన వర్గాలకు చేరువ కావడం లక్ష్యంగా సమాజంలోని చిట్టచివరి వ్యక్తి అభ్యున్నతిని ప్రబోధించే 'అంత్యోదయ' స్ఫూర్తికి కేంద్ర ప్రభుత్వం అంకితమైంది. ఈ క్రమంలో "సర్వజన హితాయ – సర్వజన సుఖాయ" (అందరికీ సంక్షేమం – అందరికీ సంతోషం) అనే విశాల ప్రజాహితం దిశగా ముద్ర పథకం ద్వారా వ్యక్తులకు సాధికారత కల్పించి, దేశ ప్రగతిలో వారిని చురుకైన భాగస్వాములుగా మార్చింది. ఈ ఏడాది సామాజిక న్యాయం, రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఓ కీలక ఘట్టాన్ని పురస్కరించుకుని వేడుకలకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు దేశంలో చిన్న వ్యాపారాలకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రధానమంత్రి ముద్ర యోజన 10వ వార్షికోత్సవాన్ని ఏప్రిల్ 8న నిర్వహించనుంది.

సామాజిక అన్యాయాన్ని అంతం చేయడంలో ఆధునికీకరణకుగల ప్రాధాన్యంపై దూరదృష్టితో కూడిన డాక్టర్ అంబేద్కర్ ఆలోచనల ఫలితమిది. పట్టణీకరణ-పారిశ్రామికీకరణ సముచిత రీతిలో జమిలిగా ముందుకు సాగాలన్నది సమాజంపై ఆయన దార్శనికత సారాంశం. సామర్థ్యం, సమాన అవకాశాల ప్రాతిపదికన పారిశ్రామిక నాగరికత సహజంగా పురోగమిస్తుంది. ప్రభుత్వ రంగంలో అవకాశాల కొరతను చూసిన దళితులు, వెనుకబడిన తరగతులు సహా అన్ని వర్గాలవారూ వ్యాపార రంగంలో

> **మన దేశంలోని లక్షలాది సామాన్య స్త్రీ-పురుషులు చిన్న వ్యాపారాలు నడుపుతూ ఆర్థిక వ్యవస్థ పురోగమనంలో తమవంతుగా కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ అధికారిక సంస్థాగత ఆర్థిక పరిధికి దాదాపు వెలుపలే ఉండిపోయారు. ఈ నేపథ్యంలో అణగారిన వర్గాలకు ఆర్థిక సహాయం లక్ష్యంగా 'ముద్ర' పథకాన్ని మేం ఆవిష్కరించాం.**
>
> -నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి


అవకాశాల అన్వేషణ ప్రారంభించారు. వీటిలో అనేక సరికొత్త వ్యాపార ఆలోచనలున్నందున ముద్ర యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం వారికి తాజా అవకాశాలు కల్పించింది.

ఉపాధి కల్పనకు ప్రధాన వనరు భారీ పరిశ్రమలు మాత్రమేనని దేశం ఒకనాడు గట్టిగా నమ్మింది. కానీ, ఈ రంగంలో కేవలం 1.25 కోట్ల ఉద్యోగావకాశాలు మాత్రమే ఉన్నాయన్నది

mudra

## పిఎం ముద్ర కింద సంవత్సరాల వారీగా మంజూరు చేసిన రుణం

- **35.19** కోట్ల మహిళల ఖాతాలు
- **25.97** కోట్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఖాతాలు
- **10.67** కోట్ల కొత్త వ్యవస్థాపకుల ఖాతాలు




*గమనిక- 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను 2025 ఫిబ్రవరి 28వరకూ గణాంకాలు

నిజం. దేశవ్యాప్తంగా నేడు చిన్న వ్యాపారాలు చేస్తున్న దాదాపు 6 కోట్లమంది

మొత్తం 12 కోట్ల మందికిపైగా ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నారన్నది అసలు వాస్తవం. అత్యంత స్వల్ప చేయూతతోనే ఈ చిన్న వ్యాపారాల యజమానులు గణనీయ ప్రభావం చూపగలరు. ఈ తరహా ఆలోచనే ప్రధానమంత్రి ముద్ర యోజన రూపకల్పనకు దారితీసింది. తద్వారా కేంద్ర ప్రభుత్వం ఇవాళ దేశ ఆర్థిక పునాదిని బలోపేతం చేయగల చిన్న వ్యవస్థాపకులకు సాధికారత కల్పనపై దృష్టి సారించింది. చిన్న ఆర్థిక వ్యవస్థల పనితీరును సుగమం చేసే వేదికగా ఉపయోగపడే ముద్ర పథకం.. ఈ చిన్న వ్యాపారాల వృద్ధికీ మద్దతిస్తుంది.

మన దేశ ఆర్థిక వ్యవస్థ వాస్తవానికి ఒక పిరమిడ్ వంటిది కాగా, ఇందులో ప్రతి ఒక్కరూ ముందుకు సాగే ప్రయత్నం చేస్తారు. దీనికి అత్యంత ఎగువన ఉన్నత వర్గాలకు వనరులు సమృద్ధిగా ఉంటాయి. కానీ, దిగువనున్నవారు మాత్రం సామాజిక మద్దతు, బ్యాంకింగ్ సేవలు, సమాచారం, ప్రాథమిక సౌకర్యాల కొరతను ఎదుర్కొంటున్నారు. వీరిలో చిరు వ్యాపారులు, కూరగాయల విక్రేతలు, మరమ్మతులు చేసేవారు, డ్రైవర్లు, గృహ ఆధారిత వ్యాపారులు, వీధి వర్తకం చేసేవారు సహా 5.5 కోట్లకుపైగా చిన్న తరహా యూనిట్లున్నాయి. వీరంతా ఆర్థిక వనరుల కోసం ప్రైవేటు వ్యాపారుల నుంచి అధిక వడ్డీ రుణాలపై ఎక్కువగా ఆధారపడతారు. ఈ వ్యాపారులు 24 నుంచి 36 శాతం దాకా వడ్డీ వసూలు చేస్తుంటారు. క్షేత్రస్థాయిలో అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ,

| మొత్తం రుణాల సంఖ్య | రుణ మొత్తం |
|---|---|
| **52.07** కోట్లు | **₹33.19** లక్షల కోట్లు |

- **దేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను మొత్తం రుణ ఖాతాలలో 71 శాతం మహిళా లబ్ధిదారులు కాగా, 'పిఎం ముద్ర' కింద మంజూరైన రుణ మొత్తంలో 48 శాతం వారికి లభించింది.**
- **వీటిలో 99 శాతం రుణాలు శిశు, కిశోర విభాగాల మహిళలకు మంజూరైనవే.**

చిన్న వ్యవస్థాపకుల సామర్థ్యంపై వాటికి నమ్మకం లేక రుణమివ్వడానికి నిరాకరిస్తాయి. దీంతో పేదలు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడగలరా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. అయితే, ఈ వ్యక్తులపై విశ్వాసం ప్రకటించడమే దేశం ముందడుగుకు ఏకైక


## కుటుంబ పోషణకు సింధుకు ముద్ర చేయూత


*కేరళలోని ఓ చిన్న గ్రామం నిలంబూరులో నివసించే సింధు స్వశక్తితో జీవితంలో ఎదగాలని తలపెట్టింది. ఈ క్రమంలో తన బంధువు వద్ద దూది, వ్యర్థ పదార్థాలతో చాపలు అల్లడం నేర్చుకుంది. అటుపైన ఈ ఉత్పత్తులతో వ్యాపారం చేసేందుకు ఉపక్రమించింది. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వెరవకుండా బంధువు తోడ్పాటుతో ముద్ర పథకం కింద రుణం*



*తీసుకుంది. వీరిద్దరూ తొలుత ఒక చిన్న కేంద్రం ప్రారంభించి, రోజుకు 10-15 చాపలు తయారుచేసేవారు. క్రమేణా పెద్ద సంస్థలతో సంబంధాలు ఏర్పరచుకుని, ప్రతి నెలా 400-500 చాపలు విక్రయించడంలో సింధు విజయవంతమైంది. డిమాండ్ పెరుగుతుండటంతో మరో రెండు యంత్రాలను కొనుగోలు చేసి, ముగ్గురు మహిళలను పనిలోకి తీసుకుంది. తద్వారా తన కార్యకలాపాలను విస్తరించిన సింధు, నేడు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా కుటుంబానికి వెన్నెముకగా మారింది.*

## మహిళల భాగస్వామ్యం






మార్గమని నేడు సుస్పష్టమైంది. ఇది సవాళ్లతో కూడినదే అయినా, ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడన్నది ప్రశ్న. ఆ నమ్మకంతోనే ప్రభుత్వం దేశంలో సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధితోపాటు రీఫైనాన్స్ సంస్థ లేదా ముద్ర కార్యక్రమంతో వినూత్న రీతిలో ముందడుగు వేసింది. ప్రభుత్వం చేపట్టిన ఈ కృషి లక్షలాది ప్రజలకు సాధికారత కల్పనలో కీలక పాత్ర పోషించింది.

ఉరకలెత్తే ఆకాంక్షాత్మక యువతరంతో నిండిన యువ భారత్‌లో వారి ఆవిష్కరణాత్మక స్ఫూర్తిని జాతీయ ప్రగతివైపు మళ్లించడం అవశ్యం. పౌరులలోని వ్యవస్థాపక సామర్థ్య సద్వినియోగంతో దేశం తన ఆర్థికావరణ వ్యవస్థలోని అంతరాలను తొలగించగలదు. ఈ ఆవశ్యకతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ముద్ర పథకానికి శ్రీకారం చుట్టింది. ఇది లక్షలాది ప్రజల కలలు, ఆకాంక్షలు నెరవేర్చడమే కాకుండా వారిలో ఆత్మగౌరవం ఇనుమపడింజేసి, స్వేచ్ఛా భావనను ప్రోదిచేసింది.

### నవతరం పారిశ్రామికవేత్తలకు మూలధన మద్దతు

సొంత వ్యాపారం ప్రారంభించే ప్రయత్నంలో వడ్డీ వ్యాపారుల నుంచి రుణం కోసం ఒకనాడు ప్రజలు ఎన్నో చేదు అనుభవాలను ఎదుర్కొన్నారు. అప్పట్లో సాధారణంగా ఉన్నతస్థాయి సంబంధాలు లేదా పలుకుబడిగల వ్యక్తులకు మాత్రమే బ్యాంకు రుణాలు లభ్యమయ్యేవి. కాబట్టి, సామాన్యులు 24 నుంచి 30 శాతం వడ్డీతో రుణం కోసం ప్రైవేటు వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వచ్చేది. ఫలితంగా అనేకమంది... ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారు ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగం కాలేకపోయారు. అంతేగాక పెద్ద సంఖ్యలో వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో చిక్కి, అప్పుల ఊబిలో కూరుకుపోయారు.

- **యువతరానికి, మహిళలకు సాధికారత సిద్ధించినపుడు సమాజం కూడా పురోగమిస్తుంది. కాబట్టే, కోట్లాది మహిళలకు వ్యాపార సౌలభ్యం కల్పిస్తూ ముద్ర రుణాలు మంజూరయ్యాయి.**
- **ముద్ర యోజన కింద 68 శాతానికిపైగా, స్టాండప్ ఇండియా కార్యక్రమం కింద 82 శాతానికిపైగా మహిళా వ్యవస్థాపకులకు ప్రభుత్వం చేయూతనిచ్చింది.**

ప్రధానమంత్రి ముద్ర యోజన ప్రవేశంతో పరిస్థితులు గణనీయంగా మారిపోయాయి. రుణం కోసం నానా అగచాట్లు పడాల్సి వచ్చిన చిన్న వ్యాపారులకు, వ్యవస్థాపకులకు ఆర్థిక సహాయమే ధ్యేయంగా ఈ పథకం రూపుదిద్దుకుంది. అవసరంలో ఉన్నవారికి... ప్రత్యేకించి వెనుకబడిన వర్గాలకు ఎలాంటి పక్షపాతం



లేకుండా రూ.20 లక్షలదాకా రుణ సౌలభ్యం కలిగింది.

ఈ వర్గాల వ్యవస్థాపకులకు సాధికారత కల్పన ద్వారా వ్యాపారాభివృద్ధికి తోడ్పడటం ముద్ర పథకం లక్ష్యం. ఈ పథకం ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపి, దేశాభివృద్ధికి తోడ్పడే ప్రయత్నం చేసేవారికి ప్రభుత్వం మద్దతిస్తుందనే భరోసానిచ్చింది. వ్యవసాయం తర్వాత గణనీయ ఉపాధి సృష్టించగల చిన్న వ్యాపారాలకు మద్దతు ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంలో ఇది కీలక పాత్ర పోషించింది. ఈ పథకం కింద దుకాణదారులు, కూరగాయల విక్రేతలు, లారీ డ్రైవర్లు, చేతివృత్తులవారు సహా చిన్న పరిశ్రమల యజమానుల వంటి విస్తృత శ్రేణి వ్యవస్థాపకులు నేడు అవసరమైన ఆర్థిక వనరులు పొందగలరు. ఈ విధంగా అనేకమందికి చేయూతనిస్తూ ఆర్థిక-సామాజిక సార్వజనీనత సాధనలో కీలక ఉపకరణంగా ముద్ర పథకం తననుతాను రుజువు చేసుకుంది.

## చిన్న వ్యాపారులకు ఆర్థిక సహాయం

దేశవ్యాప్తంగా చిన్న వ్యాపారాలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడం లక్ష్యంగా 2015లో ముద్ర యోజన ప్రారంభమైంది. సొంత వ్యాపారం ఆరంభించదలచిన వ్యక్తులకు రూ.10 లక్షలదాకా రుణ సౌలభ్యం, సూక్ష్మ ఆర్థిక సంస్థల నియంత్రణ దీని ప్రాథమిక లక్ష్యాలు. తొలినాళ్లలో– “శిశు, కిశోర, తరుణ్” అనే మూడు విభాగాల ద్వారా ఈ పథకం కింద రుణం లభించేది. ఈ విధానం విజయవంతం కావడంతో కేంద్ర ప్రభుత్వం మూడోదఫా పదవీకాలంలోని మొదటి.. అంటే– 2024 జూలై నాటి సార్వత్రిక బడ్జెట్‌లో ‘తరుణ్ ప్లస్’ పేరిట నాలుగో విభాగాన్ని జోడించింది. ‘తరుణ్’ విభాగం రుణగ్రహీతలు సకాలంలో తిరిగి రుణం చెల్లిస్తే, కొత్త విభాగం కింద వారికిచ్చే తాజా రుణాన్ని రూ.10 లక్షల నుంచి


### పరిశుభ్రతకు తనవంతు సహకరిస్తున్న శైలేష్

*ముంబయి నగరం ఐరోలి నివాసి శైలేష్ భోసలే ముద్ర పథకం ద్వారా తన కల సాకారం చేసుకోవడంలో భాగంగా వినూత్న ఆలోచనతో ‘స్వచ్ఛ భారత్ అభియాన్’ విజయానికీ సహకరిస్తున్నాడు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినపుడు ఆ మహా యజ్ఞంలో తనవంతు పాత్ర పోషించాలని నిర్ణయించుకున్నాడు. ముఖ్యంగా అతడు నివసించే ప్రాంతంలో మురుగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉండేది. ఈ పరిస్థితిని చక్కదిద్దడం కోసం స్వచ్ఛ భారత్ అభియాన్‌లో కార్యకర్తగా చేరడానికి బదులు శైలేష్ ఓ కొత్త ఆలోచనతో ముందుకొచ్చాడు. స్వయం ఉపాధితోపాటు పరిశుభ్రతకు తోడ్పడే సరికొత్త ప్రతిపాదనతో రుణం కోసం బ్యాంకును సంప్రదించాడు. ఈ చొరవను అవగతం చేసుకున్న బ్యాంకు అతణ్ని అభినందిస్తూ ముద్ర పథకం కింద రూ.8.57 లక్షల రుణం మంజూరు చేసింది. ఈ సొమ్ముతో శైలేష్ ఒక ట్యాంకర్, సక్షన్ పంపు, ఇతర పరికరాలను కొనుగోలు చేసి రంగంలో దిగాడు. ఈ యూనిట్ ద్వారా తన ఆలోచనను అమలులో పెట్టిన శైలేష్– దేశ సేవ భావనను తన జీవనోపాధితో ముడిపెట్టి, ఆదాయార్జనతోపాటు పరిశుభ్రత కార్యక్రమానికీ తనవంతు తోడ్పాటునిస్తున్నాడు.*

రూ.20 లక్షలకు పెంచింది.

ముద్ర యోజన కింద కొత్త వ్యాపారం ప్రారంభించదలచే భారత పౌరులు అందుకోసం రూ.10 లక్షలదాకా ఆర్థిక సహాయం అవసరమైతే ముద్ర రుణం ఇచ్చే ఏదైనా బ్యాంకు లేదా బ్యాంకింగేతర


## సామాజికం: వర్గాలవారీగా లబ్ధి




గణాంకాలు: 28.02.2025 వరకు



## కొత్త వ్యవస్థాపకులకు ఎనలేని మద్దతు




గణాంకాలు: 28.02.2025 వరకు



> దేశంలో దశాబ్దాల కిందటే ముద్ర వంటి పథకం యువతరానికి అందుబాటులో ఉంటే- నగరాల వైపు వలస సమస్య ఇంత తీవ్రంగా ఉండేది కాదు. బ్యాంకు పూచీకత్తు లేకుండా తక్కువ వడ్డీతో రుణం పొందడం ద్వారా యువత తమ గ్రామం లేదా నగరంలోనే స్వయంగా ఉపాధి సృష్టించుకునే వీలుండేది. ఈ నేపథ్యంలో ఇవాళ నిరుపేదలు కూడా ఎలాంటి హామీ లేకుండా ముద్ర రుణం పొందగలుగుతున్నారు. ఈ రుణసాయంతో అతి సామాన్యుడు కూడా వ్యవస్థాపకుడుగా రూపొందగలడు.
>
> – నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

- రుణార్హతగల లేదా చిన్న వ్యాపారం ప్రారంభానికి తగిన ప్రణాళికగల వ్యక్తులెవరైనా ప్రధానమంత్రి ముద్ర యోజన కింద రుణం పొందగలరు.
- తయారీ, వ్యాపారం, సేవా రంగాల్లో ఆదాయార్జన కార్యకలాపాలతోపాటు పౌల్ట్రీ, పాడి, తేనెటీగల పెంపకం, దుకాణం ఏర్పాటు సహా పండ్లు-కూరగాయల విక్రేతలు, లారీ లేదా ఇతర వాహన డ్రైవర్లు, చిన్నతరహా పరిశ్రమలు, చేతివృత్తులవారు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు చేపట్టేవారు కూడా ఈ రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.


## ముద్ర ద్వారా బలమైన చేయూత

ముద్ర యోజన ద్వారా కలలు సాకారం చేసుకున్న లక్షలాది కుటుంబాల్లో బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నా నగర నివాసి రూబీ దేవి కుటుంబం కూడా



ఒకటి. పెయింటర్‌గా పనిచేసే ఆమె భర్తకు రోజూ పని దొరకని కారణంగా కుటుంబ పోషణ భారమయ్యేది. ఇలాంటి పరిస్థితుల్లో ముద్ర యోజన గురించి రూబీకి సమాచారం అందడంతో తన పేరిట రుణం తీసుకుంది. రూబీదేవి మామగారు ఈ సొమ్ముతో భారీ పాత్రలు కొని, అద్దెకివ్వడం ప్రారంభించాడు. ఆ తర్వాత వివాహాలు, ఇతర వేడుకలకు ఆహార సరఫరా వ్యాపారం కూడా మొదలుపెట్టాడు. ఆ కుటుంబ ఆదాయం క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు రూబీదేవి పిల్లలు ప్రముఖ పాఠశాలల్లో చదువుకుంటున్నారు.

ముద్ర రుణాల సంఖ్య.. రుణ మొత్తం (2015 ఏప్రిల్ 8 నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు)




**మొత్తం రుణాల సంఖ్య 52.07 కోట్లు** | **రుణ మొత్తం ₹33.19 లక్షల కోట్లు**

ఆర్థిక సహాయ సంస్థ (ఎన్‌బిఎఫ్‌సి)కు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే ముద్ర అధికారిక వెబ్‌సైట్‌లోని జాబితాలోగల సంస్థల ద్వారా నేరుగా లేదా ముద్ర పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

దేశప్రజలపై నమ్మకమే ముద్ర పథకానికి ప్రాతిపదిక... దేశం వారిని పూర్తిస్థాయిలో విశ్వసిస్తోంది.

కాబట్టే, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్త బ్యాంకుల నెట్‌వర్క్‌తోపాటు బ్యాంకింగేతర, సూక్ష్మ ఆర్థిక సహాయ సంస్థల (ఎంఎఫ్ఐ) నుంచి

- దేశంలోని పలు బ్యాంకులు, ఆర్థిక సహాయ సంస్థలు రుణ దరఖాస్తుల దాఖలు కోసం ఆన్‌లైన్ వేదికలతోపాటు మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తెచ్చాయి. దీనివల్ల కాగితపు పని తగ్గడమేగాక, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే దుస్థితి తప్పింది.

mudra

Tuesday March 4, 2025 16:53 PM हिन्दी A- A A+

LOGIN FOR PMMY PORTAL

## ముద్ర రుణ దరఖాస్తు ప్రక్రియపై అవగాహన

ముద్ర రుణం కోసం ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పణకు మొదట మీరు https://www.mudra.org.in/ వెబ్‌సైట్‌కి వెళ్లాలి. అక్కడ దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకుని, ఏ విభాగం కింద రుణం కోరుతున్నదీ పేర్కొంటూ దాన్ని పూరించండి. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో దాన్ని బ్యాంకుకు సమర్పించండి.

### దరఖాస్తుకు ముందు ఇవి సిద్ధంగా ఉంచుకోండి

- గుర్తింపు ధ్రువీకరణ
- చిరునామా ధ్రువీకరణ
- పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో
- దరఖాస్తుదారు సంతకం
- వ్యాపార ధ్రువీకరణ (అవసరమైతే)

### దశలవారీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ

| తొలి దశ | రెండో దశ | మూడో దశ | నాలుగో దశ |
|---|---|---|---|
| 'జన్ సమర్థ్ పోర్టల్' కోసం తొలుత అధికారిక వెబ్‌సైట్ mudra.org.in లోకి లేదా సమీపంలోని ఏదైనా బ్యాంకు శాఖకు వెళ్లండి. | ముద్ర లోన్ "అప్లై నౌ" (Apply Now)పై క్లిక్ చేయండి.Now". | "కొత్త/ప్రస్తుత వ్యవస్థాపకుడు/స్వయం ఉపాధి వృత్తి నిపుణుడు" (New Entrepreneur/Existing Entrepreneur/Self-Employed Professional)లలో ఒకదాన్ని ఎంపిక చేసుకోండి. | దరఖాస్తుదారు పేరు, ఇ-మెయిల్, మొబైల్ నంబర్ నింపండి... తర్వాత 'ఓటిపి' కోసం అభ్యర్థించండి. |

### రిజిస్ట్రేషన్ అనంతరం

- **తొలి దశ:** వ్యక్తిగత, వ్యాపార వివరాలు నింపండి.
- **రెండో దశ:** ప్రాజెక్టు ప్రతిపాదన వంటివి తయారు చేయాల్సి ఉంటే అందుకు మద్దతిచ్చే సంస్థను ఎంచుకోండి. లేనిపక్షంలో "రుణ దరఖాస్తు కేంద్రం" (Loan Application Centre)పై క్లిక్ చేయండి.
- **మూడో దశ:** మీకు అవసరమైన రుణ విభాగం- 'శిశు/ముద్ర కిశోర్/ముద్ర తరుణ్/తరుణ్ ప్లస్'లలో ఒకదాన్ని ఎంచుకోండి.
- **నాలుగో దశ:** వ్యాపారం పేరు, వ్యాపార కార్యకలాపాలు వంటివి నమోదు చేయండి. తయారీ, సేవ, వ్యాపారం లేదా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల వంటి పరిశ్రమ రకాన్ని ఎంచుకోండి.
- **ఐదో దశ:** యజమాని వివరాలు, ఇప్పటికేగల బ్యాంకింగ్-రుణ సౌకర్యాలు, ప్రతిపాదిత రుణ సౌకర్యాలు, భవిష్యత్తు అంచనాలు, రుణసహాయ సంస్థ వంటి ఇతర వివరాలు నమోదు చేయండి.
- **ఆరో దశ:** యజమాని వివరాలు, ఇప్పటికేగల బ్యాంకింగ్-రుణ సౌకర్యాలు, ప్రతిపాదిత రుణ సౌకర్యాలు, భవిష్యత్తు అంచనాలు, రుణసహాయ సంస్థ వంటి ఇతర వివరాలు నమోదు చేయండి.
- **ఏడో దశ:** దరఖాస్తు సమర్పణ తర్వాత దానికొక నంబరు వస్తుంది. దరఖాస్తు పరిశీలన అనుసరణ కోసం దాన్ని జాగ్రత్త చేసుకోండి.

### దరఖాస్తు ప్రక్రియ సరళీకరణ దిశగా ప్రభుత్వ చర్యలు

ప్రధానమంత్రి ముద్ర యోజన పటిష్ఠ అమలు దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. వీటిలో ప్రచార కార్యక్రమాలు, సరళ దరఖాస్తు స్వరూపం, రుణ హామీ పథకం, ముద్ర నోడల్ అధికారి నామినేషన్ వంటివి ఉన్నాయి. అలాగే జన్ సమర్థ్ పోర్టల్ ప్రవేశపెట్టడంతో దరఖాస్తుదారు సమాచారంపై డిజిటల్ పరిశీలన ప్రాతిపదికగా ఆమోదం ద్వారా సత్వర, ప్రభావశీల రుణ మంజూరు సౌలభ్యం కలిగింది.

### పిఎం ముద్ర రుణానికి దరఖాస్తుదారుల అర్హతలివే

- **వ్యక్తులు, యాజమాన్య-భాగస్వామ్య సంస్థలు, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు కూడా పిఎం ముద్ర రుణానికి దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, వారు అంతకుముందు ఏదైనా బ్యాంకు లేదా ఆర్థిక సంస్థలో ఎగవేతకు పాల్పడి ఉండరాదు... రుణ పరపతి రికార్డు కూడా సంతృప్తికరంగా ఉండాలి.**

మరింత మద్దతు లభిస్తోంది. దేశంలో పేదరిక నిర్మూలన, వ్యవస్థాపకులకు సాధికారత దిశగా భారీ కార్యక్రమ రూపకల్పనలో ఈ సంస్థలన్నీ భుజం కలిపాయి.

ఇక కొత్త పథకం నిబంధనల ప్రకారం- ఈ సంస్థలు చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి వారిని గుర్తించాల్సి ఉంటుంది. ఈ మధ్యంతర సంస్థలకు 'ముద్ర లిమిటెడ్' ద్వారా తక్కువ వడ్డీకి నిధులు లభిస్తాయి. అందువల్ల ఆ సంస్థలు కూడా తక్కువ వడ్డీకే ప్రజలకు రుణాలివ్వగలవు.

## నాలుగో.. కొత్త విభాగం కింద ఇప్పుడు రూ.20 లక్షలదాకా రుణం

*యువత ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా మారడానికి మూలధన లభ్యత కొరవడటమే ప్రధాన అవరోధం. ప్రభుత్వం ఈ అడ్డంకిని తొలగిస్తూ- ముద్ర పథకం కింద తొలుత “శిశు, కిశోర, తరుణ్” పేరిట మూడు విభాగాల ద్వారా నిర్దిష్ట పరిమితితో రుణ వితరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో మూడో విభాగం (తరుణ్) కింద గరిష్ఠంగా రూ.10 లక్షల వరకూ రుణం లభిస్తుంది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి ‘తరుణ్ ప్లస్’ పేరిట నాలుగో విభాగాన్ని ప్రభుత్వం జోడించింది. ‘తరుణ్’ విభాగంలో రుణం పొందిన వ్యవస్థాపకులు సకాలంలో తిరిగి చెల్లిస్తే, వారికి ‘తరుణ్ ప్లస్’ కింద రూ.20 లక్షల దాకా తాజా రుణం లభిస్తుంది. ఈ రుణ విభాగం కింద ‘సూక్ష్మరుణ సంస్థలకు రుణ హామీ నిధి’ కూడా అందుబాటులో ఉంటుంది. దీంతో చిన్న వ్యాపారులకూ ఆర్థిక సహాయం సులువుగా లభిస్తుంది. మొత్తంమీద ఇప్పుడు నాలుగు విభాగాల ద్వారా ముద్ర రుణ సౌలభ్యం అందుబాటులోకి వచ్చింది.*

**శిశు: రూ.50,000 వరకు**

**తరుణ్: రూ.5 లక్షలకుపైగా రూ.10 లక్షల వరకు**


**తరుణ్: రూ.5 లక్షలకుపైగా రూ.10 లక్షల వరకు**

**తరుణ్ ప్లస్: రూ.10 లక్షలకుపైగా-రూ.20 లక్షల వరకు**

- ముద్ర రుణానికి ఎలాంటి హామీ అవసరం లేదు. ఈ రుణం సంబంధిత అంశాలన్నిటినీ రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) నియంత్రణల పరిధి నుంచి తప్పించింది. అయితే, ‘ఆర్‌బిఐ’ ప్రస్తుత మార్గదర్శకాల మేరకు బ్యాంకులు సొంత రుణ విధానాలతో ఈ రుణ నిర్వహణను చేపట్టవచ్చు. నిధుల సమీకరణ వ్యయం, ముప్పు అంచనా, రుణ వ్యవధి వంటి అంశాల ప్రాతిపదికన ‘పిఎంఎంవై’ రుణాలపై వడ్డీ శాతాన్ని నిర్ణయిస్తారు.
- ఆకాంక్షాత్మక యువతలో వ్యవస్థాపనను ప్రోత్సహించేందుకు ‘శిశు’ రుణ విభాగం ప్రాధాన్యమిస్తుంది.

### ఎన్నో ప్రయోజనాలు

- ముద్ర ‘రూపే’ డెబిట్ కార్డు ద్వారా రుణం పొందే వ్యక్తులు ఏ ఇబ్బందీ లేకుండా తన సౌలభ్యం మేరకు రుణ మొత్తాన్ని నిర్ణయించుకోవచ్చు.
- ఈ కార్డు ద్వారా రుణగ్రహీతకు ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయం కూడా లభిస్తుంది. దీనివల్ల నిర్వహణ మూలధన సౌలభ్యం కలుగుతుంది.
- ‘ఎటిఎం’ లేదా బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా నగదు తీసుకోవడానికి లేదా పాయింట్ ఆఫ్ సేల్ యంత్రం ద్వారా కొనుగోళ్లకూ ముద్ర కార్డును వాడుకోవచ్చు
- రుణగ్రహీత వద్ద అదనపు సొమ్ము అందుబాటులో ఉంటే ఈ కార్డు ద్వారా రుణం తిరిగి చెల్లించవచ్చు. దీంతో వ్యవస్థాపకులకు వడ్డీపై వ్యయం తగ్గుతుంది.



## ముద్ర రుణాల ద్వారా మూడేళ్ల కాలంలో ఉపాధి సృష్టి

‘పిఎంఎంవై’ కింద ఉపాధి సృష్టిపై కేంద్ర కార్మిక-ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఒక అధ్యయనం నిర్వహించింది. ఈ పథకం 2015 నుంచి 2018 మధ్య మూడేళ్ల కాలంలో 1.12 కోట్ల అదనపు ఉపాధి అవకాశాలను సృష్టించిందని ఈ అధ్యయన ఫలితాలు స్పష్టం చేశాయి.



ఈ రుణాల కోసం మూడు విభాగాలు (ప్రస్తుతం 4) ఉన్నాయి. అంతేకాకుండా రుణంతోపాటు మధ్యలో అవసరమయ్యే ఆర్థిక అవసరాల సర్దుబాటు కోసం ముద్ర కార్డును కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. దీనివల్ల రుణ గ్రహీతలు అదనపు నగదు కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే అవసరం ఉండదు. అత్యవసర సందర్భాల్లో వారు ఈ కార్డును ఒక పరిమితికి లోబడి వాడుకోవచ్చు. ఇదొక వినూత్న రుణవితరణ కార్యక్రమం.. దీనికింద రుణగ్రహీత ఏ ఇబ్బందీ లేకుండా తన సౌలభ్యం మేరకు రుణం తీసుకోవచ్చు.







## మీ ప్రతి ప్రశ్నకూ ఇదిగో సమాధానం

- **ప్రధానమంత్రి ముద్ర యోజన కింద ఖాదీ కార్యకలాపాలకు రుణార్హత ఉందా?**
- ఉంది... ఆదాయార్జనకు అవకాశంగల ఎలాంటి కార్యకలాపాలకైనా ముద్ర రుణ సౌలభ్యం అందుబాటులో ఉంటుంది. వస్త్ర రంగానికి సంబంధించి అర్హతగల కార్యకలాపాల్లో ఖాదీ కూడా ఒకటి. ఆ మేరకు ఆదాయార్జన కోసం ముద్ర రుణం తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

- **సిఎన్‌జి టెంపో/టాక్సీ కొనుగోలుకు ముద్ర రుణం లభిస్తుందా?**
- దరఖాస్తుదారు సదరు వాహనాన్ని వాణిజ్య అవసరాల కోసం వాడేట్లయితే సిఎన్‌జి టెంపో/టాక్సీ కొనుగోలుకు ముద్ర రుణం లభిస్తుంది.

- **నాకు బ్యాంకులో పొదుపు ఖాతా ఉంది... ముద్ర కింద రుణం లభిస్తుందా?**
- లభిస్తుంది... మీరు బ్యాంకు శాఖను సంప్రదించి, సభ్య రుణ సంస్థల ద్వారా రుణం కోసం దరఖాస్తు చేసుకోండి. ఆర్‌బిఐ విస్తృత మార్గదర్శకాలు, రుణదాత సంస్థ విధానాలకు అనుగుణంగా రుణ షరతులు-నిబంధనలు వర్తిస్తాయి. ప్రతిపాదిత ఆదాయార్జన కార్యకలాపాల అవసరాన్ని బట్టి రుణ మొత్తాన్ని నిర్ణయిస్తారు. సదరు కార్యకలాపాల్లో నగదు ప్రవాహం అంచనా ప్రాతిపదికన రుణం తిరిగి చెల్లించడంపై నిబంధనలను నిర్దేశిస్తారు.

- **పిఎంఎంవై-శిశు కింద రుణ దరఖాస్తు పరిశీలనకు ఎంత సమయం పడుతుంది?**
- ఆర్‌బిఐ ఏర్పాటు చేసిన భారతీయ బ్యాంకుల స్మృతి-ప్రమాణాల బోర్డు (బిసిఎస్‌బిఐ) నిర్దేశాల ప్రకారం- రూ.5 లక్షల పరిమితిగల రుణ దరఖాస్తులను 2 వారాల్లోగా పరిష్కరించాలి.

- **పిఎం ముద్ర యోజన కింద రూ.10 లక్షల రుణం పొందాలంటే ముందటి రెండేళ్ల ఆదాయపు పన్ను రిటర్నులు తప్పనిసరిగా సమర్పించాలా?**
- సాధారణంగా తక్కువ విలువగల రుణాల కోసం ఆదాయపు పన్ను రిటర్నుల సమర్పణ తప్పనిసరి కాదు. అయితే, ఏయే పత్రాలు అవసరమనే అంశంపై సంబంధిత రుణ సంస్థ, తన అంతర్గత విధానాలు-మార్గదర్శకాల ప్రకారం సూచనలిస్తుంది.

- **పిఎం ముద్ర రుణ సౌలభ్యం కల్పించే ఏజెంట్ లేదా ఏదైనా సంస్థ ఉందా?**
- ముద్ర రుణం పొందడంలో ఏజెంట్ లేదా దళారీల ప్రమేయం వంటిదేదీ ఉండదు. రుణగ్రహీతలు నేరుగా తమకు సమీపంలోని బ్యాంకు శాఖ లేదా రుణవితరణ సంస్థను సంప్రదించాలి. కాబట్టి, ముద్ర/పిఎంఎంవై ఏజెంట్లు/సహాయకుల్లా నటించే వ్యక్తులకు దూరంగా ఉండండి.

అలాగే ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయం కూడా లభిస్తుంది.ఇది 'రూపే' డెబిట్ కార్డు రూపంలో ఉంటుంది కాబట్టి, 'ఎటిఎం' లేదా బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా నగదు తీసుకోవడానికి లేదా పాయింట్ ఆఫ్ సేల్ యంత్రం ద్వారా కొనుగోళ్లకు కూడా దీన్ని వాడుకోవచ్చు. అదనపు సొమ్ము ఉన్నట్లయితే- దీనిద్వారా రుణం తిరిగి చెల్లించే వ్యవస్థాపకులకు వడ్డీపై వ్యయం కూడా తగ్గుతుంది.

### ఉద్యోగార్థులు కారు... ఉపాధి సృష్టికర్తలు

ముద్ర యోజన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మానస పుత్రిక వంటిది. ఈ పథకం ద్వారా ఎదిగిన కార్యశూరులు, ఔత్సాహిక యువత, నారీశక్తి నేడు దేశ సౌభాగ్యం, సామాజిక శ్రేయస్సుకు గణనీయంగా తోడ్పడుతున్నారు. యువతను ఉద్యోగార్థులుగా కాకుండా ఉపాధి సృష్టికర్తలుగా మలచడంలో ఈ పథకం ఇతోధికంగా దోహదం చేసింది. దీనిపై ఒక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ- "నా నివాసంలో ముద్ర యోజన లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించే అవకాశం లభించింది. వారి అనుభవాలు, పోరాటం, ప్రగతి గాథలు వినడం నాకెంతో సంతృప్తినిచ్చింది... నా హృదయం గర్వంతో ఉప్పొంగింది" అని వ్యాఖ్యానించారు.

పేదలపైన ప్రభుత్వానికిగల నమ్మకం, వారి కలలతోపాటు వాటి సాకారం దిశగా వారి కృషిపై విశ్వాసమే నేటి ఈ పథకం


విజయానికి మూల స్తంభాలు. ముద్ర యోజన విజయాన్ని

ఒకసారి పరిశీలించినపుడు– దశాబ్దాల కిందటే ఇలాంటి పథకం అమలై ఉంటే, ప్రజలు ఉపాధి వేటలో వలసబాట పట్టే సమస్య ఇంత తీవ్రంగా ఉండేది కాదని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. యువతకు పూచీకత్తు లేకుండా తక్కువ వడ్డీతో బ్యాంకు రుణం లభించి ఉంటే, వారు తమ గ్రామం లేదా నగరంలోనే స్వయంగా ఉపాధి సృష్టించుకునే వీలుండేది. దశాబ్దాల తర్వాత ఇవాళ నిరుపేదలు కూడా ఎలాంటి హామీ లేకుండా ముద్ర రుణం పొందుతున్నారు. సామాన్యులు ఈ రుణసాయంతో వ్యవస్థాపకులుగా మారే అవకాశం లభిస్తోంది. దేశంలో ఇప్పుడు ప్రతిభకు కొరత లేదు... ఏ రంగంలో ఉన్నా, ఏ వర్గం వారైనా, ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రతిభ నిబిడీకృతమై ఉంటుంది. మనం చేయాల్సిందల్లా దాన్ని గుర్తించి ప్రోత్సహించడమే. ఆ మేరకు ప్రజల ప్రతిభానైపుణ్యాలను ముద్ర యోజన వెలికి తీస్తోంది... ముఖ్యంగా యువతను బలోపేతం చేస్తోంది. ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తే అది మరింత వికసించి, ప్రజల జీవితాల్లో ప్రగతిశీల మార్పులు తెస్తుంది.

ప్రధానమంత్రి ముద్ర యోజన కింద 20 శాతానికిపైగా రుణాలు తొలిసారి సొంత వ్యాపారం ప్రారంభించే లేదా తొలిసారి రుణం కోరే వ్యక్తులకు ప్రధానంగా మంజూరయ్యాయి. కాబట్టే, ఒకనాడు నిరుద్యోగులుగా ఉన్నవారు నేడు ఉపాధి సృష్టికర్తలయ్యారు. ఇక ఈ రుణాల్లో మహిళల వాటా దాదాపు 68 శాతం కావడం గమనార్హం. ఒక మహిళ ముందడుగు వేస్తే... ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రబిందువుగా మారితే మొత్తం కుటుంబంలో ఆత్మవిశ్వాసం ఇనుమడిస్తుంది. ఆలోచనల్లో మార్పుతోపాటు సమాజానికీ సాధికారత లభిస్తుంది. ముద్ర యోజనతో మహిళల ఆర్థిక శక్తితోపాటు సామాజిక నిర్ణయాల్లో వారి భాగస్వామ్యం కూడా పెరిగింది. అలాగే ఈ రుణాల్లో 50 శాతానికిపైగా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆర్థిక సార్వజనీనతకు ముద్ర యోజన ఒక అద్భుత నిదర్శనంగా నిలిచింది. వ్యాపారారంభంపై ఎస్సీ, ఎస్టీ వర్గాల యువత కలల సాకారానికి ఒక వేదికను చూపడంలో ముద్ర యోజన సఫలమైంది. ఈ పథకం అమలుతో దేశమంతటా కుటుంబ జీవనశైలి మెరుగుపడిన ఫలితంగా గ్రామీణుల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చింది. అంతేగాక స్వయం ఉపాధితో ఇతరులకూ అనేక ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల విషయంలో ఇప్పటిదాకా ఇదే అత్యంత భారీ ఆర్థిక సార్వజనీనత.

పేదరికంపై పోరు, పేదల అభ్యున్నతి పేరిట నినాదాలు, విధానాలు దశాబ్దాలుగా మన దేశంలో అనేకం వినిపించినా... కనిపించినా ఆచరణ మాత్రం శూన్యం. కానీ, ముద్ర యోజన ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా ఆర్థిక–సామాజిక చేయూత ద్వారా అణగారిన వర్గాల సాధికారతకు తోడ్పడే పథకంగా నిలుస్తోంది.










> నైపుణ్యానికి ప్రోత్సాహం లభిస్తే అది మరింత వికసిస్తుంది.. జీవన ప్రగతికి దోహదం చేస్తుంది. ఎంబ్రాయిడరీ పనిలో ఒకరికి నైపుణ్యం ఉందనుకుందాం... వారు ముద్ర రుణం పొంది, వ్యాపారం ప్రారంభించగలిగారు. అలాగే చేనేత వస్త్రాల తయారీ ప్రారంభానికి మరొకరు సహాయం పొందారు. ఈ విధంగా దేశంలోని సామాన్యుల నైపుణ్య వికాసానికి, ప్రజలకు సాధికారత కల్పించడానికి ముద్ర యోజన దోహదం చేస్తోంది.
>
> **- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా దశాబ్దం కిందట ప్రధానమంత్రి ముద్ర యోజన ప్రారంభమైంది. ఆదాయార్జన కార్యకలాపాలలో నిమగ్నమయ్యే చిన్న, కార్పొరేటేతర, వ్యవసాయేతర రంగాల వ్యవస్థాపకులకు రూ.10 లక్షల దాకా పూచీకత్తు లేని సూక్ష్మ రుణ సౌలభ్యం లక్ష్యంగా ప్రధానమంత్రి ముద్ర యోజన రూపొందింది. ప్రస్తుతం ఈ రుణ మొత్తాన్ని రూ.20 లక్షలకు పెంచారు.

ఈ పథకం కింద 2025 ఫిబ్రవరి నాటికి 52 కోట్లకుపైగా రుణాలకు ఆమోదముద్ర పడింది. దేశవ్యాప్తంగా సూక్ష్మ సంస్థలకు ప్రభుత్వం ముద్ర యోజన అనుబంధ రహిత రుణ సౌలభ్యం కల్పించింది. ఈ దిశగా ప్రభుత్వం దృష్టి సారించడంతో లక్షలాది 'ఎంఎస్ఎంఇ' (సూక్ష్మ-చిన్న-మధ్య తరహా సంస్థలు) అధికారిక ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగమయ్యాయి. వడ్డీ భారంతో నడ్డివిరిచే ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి వాటికి తప్పింది. వర్ధమాన వ్యవస్థాపకులకు రుణ పరపతి సౌలభ్యం వల్ల ఆవిష్కరణలకు ప్రోత్సాహం లభించడమే కాకుండా తలసరి ఆదాయంలో సుస్థిర వృద్ధి సాధ్యమైంది.

దేశంలో ప్రాథమిక వ్యవస్థాపన స్వరూపాన్ని ప్రధానమంత్రి ముద్ర యోజన పరిణామశీలం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ విధంగా ఆర్థిక-సామాజిక సార్వజనీనత వైపు గణనీయ పురోగమనానికి తోడ్పడింది. ఈ పథకంతో అసంఖ్యాక కొత్త వ్యవస్థాపకులు తమ సొంత వ్యాపార-వాణిజ్య స్వప్నాలను సాకారం చేసుకునే వీలు కలిగింది. మహిళలు, మైనారిటీ వర్గాలకూ కొన్నేళ్లుగా ఈ పథకం సాధికారత కల్పిస్తోంది. ఆర్థిక అభ్యున్నతి అవకాశాల సృష్టితో మరింత సమగ్ర వృద్ధికి తోడ్పడే వాతావరణాన్ని ఏర్పరచింది. రుణ పరిమితి రూ.20 లక్షలకు పెరిగిన నేపథ్యంలో చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడంలోనే కాకుండా మరింత సమాన-సంపన్న భవిష్యత్తు వైపు దేశానికి సారథ్యం వహించడంలో ముద్ర యోజన కీలక పాత్ర పోషిస్తూనే ఉంటుంది. ●

స్టాండప్ ఇండియా పథకానికి తొమ్మిదేళ్లు


# ఎస్సీ.. ఎస్టీ.. మహిళా ఔత్సాహిక వ్యవస్థాపకులకు బలమైన చేయూత

*బ్యాంకుల జాతీయీకరణ అనంతరం దశాబ్దాలు గడిచాక కూడా దేశ జనాభాలో దాదాపు సగం 2014 వరకు బ్యాంకింగ్ వ్యవస్థకు వెలుపలే ఉండిపోయారు. అయితే, వ్యవస్థలో మార్పు ద్వారా యువతను ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చడంలో భాగంగా 55 కోట్ల జన్‌ధన్ ఖాతాలు తెరవడమే కాకుండా హామీ రహిత రుణ పథకాలు అమలులోకి వచ్చాయి. వీటిలో 2016 ఏప్రిల్ 5న ప్రారంభమైన స్టాండప్ ఇండియా పథకం ఒకటి. ఈ పథకం విజయగాథను గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గడచిన 9 సంవత్సరాల్లో 2.67 లక్షల మంది దరఖాస్తుదారులకు ఈ పథకం కింద రూ.60 వేల కోట్లకుపైగా రుణాలు లభించాయి. దీంతో ఎస్సీ, ఎస్టీ వర్గాలు సహా అన్ని వర్గాల్లోని మహిళా వ్యవస్థాపకులకు స్టాండప్ ఇండియా ద్వారా వినూత్న రీతిలో మద్దతు లభించింది.*

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనల నుంచి 'స్టాండప్ ఇండియా' పథకం రూపుదాల్చింది. దేశంలోని కొత్త వ్యవస్థాపకులతోపాటు యువతరంలో స్వయం ఉపాధి, వ్యవస్థాపన స్ఫూర్తికి ఆర్థికంగా శక్తినివ్వడం దీని లక్ష్యం. ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు/తెగలు, మహిళలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన పథకం స్టాండప్ ఇండియా. స్వయం సమృద్ధ భారతం సంకల్ప సాధనకు బలమైన అనుబంధ శక్తిగా ఇది ఉద్భవించింది. ఈ పథకం కింద ఇప్పటిదాకా మంజూరైన రుణాల్లో 82 శాతానికిపైగా మహిళా వ్యవస్థాపకులకే లభించాయి.

**రూ.10 లక్షల నుంచి రూ.కోటిదాకా రుణం**

షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల (ఎస్‌సిబి) ద్వారా ప్రతి శాఖలో ఎస్సీ, ఎస్టీలతోపాటు మహిళా దరఖాస్తుదారులకు రూ.10 లక్షల నుంచి రూ.1 కోటి మధ్య కనీసం ఒక రుణం అందించాలన్నది స్టాండప్ ఇండియా పథకం ధ్యేయం. తద్వారా తయారీ, సేవ, వ్యాపారం, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల సంబంధిత రంగాల్లో సరికొత్త వ్యాపారం లేదా పరిశ్రమ (గ్రీన్‌ఫీల్డ్ ఎంటర్‌ప్రైజ్) ఏర్పాటుకు వీలుంటుంది. గ్రీన్‌ఫీల్డ్ ఎంటర్‌ప్రైజ్ అంటే- కొత్త ఉత్పత్తి తయారీ లేదా కొత్త రకం సేవా ప్రదానం లేదా కొత్త మార్కెట్‌లోకి విస్తరణ దిశగా కృషిచేసే సంస్థలకు ప్రోత్సాహం లభిస్తుంది. అలాగే రుణం కోసం దరఖాస్తు చేసే సంస్థలో ఎస్సీ/ఎస్టీ లేదా మహిళా వ్యవస్థాపకుల వాటా కనీసం 51 శాతంగా ఉండాలి. దరఖాస్తుదారులు మహిళలైతే వయసు కనీసం 18 ఏళ్లుగా ఉండాలి. పురుషులైతే ఎస్సీ/ఎస్టీ వర్గానికి చెందినవారై ఉండాలి. స్టాండప్ ఇండియా అధికారిక పోర్టల్: https://www.standupmitra.in/Login/Register ద్వారా రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీంతోపాటు www.jansamarth.in పోర్టల్‌లోనూ దరఖాస్తు సమర్పించవచ్చు. ●





# ప్రపంచ భాగస్వామ్యంతో సహకార సంస్థలకు సౌభాగ్యం

***'సహకారంతో సౌభాగ్యం' (సహకార్ సే సమృద్ధి) లక్ష్యంగా 2021 జూలైలో కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటైంది. ఈ దిశగా ప్రస్తుతం ప్రపంచ భాగస్వామ్యాలు ఏర్పరచుకోవడం ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సహకార రంగంపై సమీక్ష సందర్భంగా మార్చి 6న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొత్త మంత్రోపదేశం చేశారు...***

స్వావలంబనకు అత్యుత్తమ ప్రతీక సహకార సంస్థలు... అంతేకాదు– దేశ ఆహార ప్రదాతలకు సౌభాగ్యాన్నిచ్చే శక్తిమంతమైన మాధ్యమంగానూ వీటికెంతో ప్రాధాన్యం ఉంది సహకారంతో సౌభాగ్యం సూత్రం ప్రాతిపదికగా భారత సహకార రంగం సార్వజనీనం కావడమేగాక ప్రతి గ్రామానికీ చేరువై సామాజిక– ఆర్థిక బంధాల బలోపేతం చేయడాన్ని లక్ష్యనిర్దేశం చేసుకుంది. ఈ కృషిని మరింత శక్తిమంతం చేయడంలో భాగంగా భారత సహకార రంగ విస్తరణ, సహకార సంస్థల ద్వారా సేంద్రియ ఉత్పత్తులకు ప్రోత్సాహం కోసం ప్రపంచ సంస్థలతో భాగస్వామ్యం అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సహకార రంగంలో ప్రగతిపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంగా– ఎగుమతి మార్కెట్లపై దృష్టి సారించడంతోపాటు వ్యవసాయ పద్ధతుల మెరుగుకు సహకార సంఘాల ద్వారా భూసార పరీక్ష నమూనాలను రూపొందించాలని ఆయన సూచించారు. అలాగే ఆర్థిక లావాదేవీల సౌలభ్యం కోసం రూపే-కిసాన్ క్రెడిట్ కార్డు (కెసిసి)లతో యూపీఐ అనుసంధానం ప్రాధాన్యాన్ని కూడా ప్రధాని




## దేశ జనాభాలో ఐదో వంతు సహకార రంగంతో ముడిపడి ఉంది

- దేశ జనాభాలో ఐదో వంతు నేడు సహకార రంగంతో ముడిపడి ఉంది. దేశవ్యాప్తంగా 8.2 లక్షలకుపైగా సహకార సంస్థలు 30కిపైగా రంగాలకు విస్తరించగా, 30 కోట్ల మందికిపైగా ప్రజలు వీటిలో సభ్యులుగా ఉన్నారు.
- 'సహకారంతో సౌభాగ్యం' నినాదంలోని దార్శనికతను అవగతం చేసుకున్న సహకార మంత్రిత్వ శాఖ విస్తృత సంప్రదింపుల ప్రక్రియ ద్వారా జాతీయ సహకార విధానం-2025 ముసాయిదాను రూపొందించింది. సహకార రంగానికి క్రమబద్ధ, సమగ్రాభివృద్ధి సౌలభ్య కల్పనే దీని లక్ష్యం.
- సహకార ఉద్యమానికి ప్రోత్సాహంతోపాటు మరింత బలోపేతం చేసే దిశగా మంత్రిత్వ శాఖ 7 కీలక రంగాల పరిధిలో 60 కార్యక్రమాలు చేపట్టింది.
- కేంద్ర ప్రభుత్వం సహకార సంస్థల కోసం వివిధ పథకాలను అమలు చేయగా, వీటిలో 10కిపైగా మంత్రిత్వ శాఖల పరిధిలోని 15కుపైగా పథకాలు ప్రాథమిక వ్యవసాయ రుణపరపతి సంఘాల (పిఎసిఎస్) స్థాయిలో ఏకీకృతమయ్యాయి.

## పాడి పరిశ్రమలో స్థిరత్వం.. వర్తులత్వంపై వర్క్ షాప్ ప్రారంభం

'పాడి పరిశ్రమలో స్థిరత్వం-వర్తులత్వం' ఇతివృత్తంగా కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా న్యూఢిల్లీలో మార్చి 3న వర్క్ షాప్‌ను ప్రారంభించారు. సహకార మంత్రిత్వ శాఖతోపాటు మత్స్య-పశుసంవర్ధక-పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ విధానాలు, కార్యక్రమాలపై ఈ కార్యక్రమంలో ప్రధానంగా దృష్టి సారించారు. పాడి పరిశ్రమలో స్థిరత్వం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన సహా పర్యావరణ పరిరక్షణకు భరోసా ఇవ్వడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమం ప్రారంభంలో కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ- నేడు మనం శ్వేత విప్లవం-2 వైపు ముందడుగు వేస్తున్నందున స్థిరత్వం-వర్తులత్వానికి ప్రాధాన్యం మరింత ఇనుమడించిందని స్పష్టం చేశారు.

శ్వేత విప్లవం-1 నుంచి ఇప్పటిదాకా సాధించిన ప్రగతితో స్థిరత్వం-వర్తులత్వం ఇంకా సాకారం కాలేదు. కాబట్టే, శ్వేత విప్లవం 2.0 దీనికి అత్యంత ప్రాముఖ్యమిస్తూ ఆదినుంచే జాగ్రత్తగా పర్యవేక్షించుకోవాలని పేర్కొన్నారు. వర్క్ షాప్ కార్యక్రమాల్లో భాగంగా వివిధ రాష్ట్రాల్లో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుపై అవగాహన ఒప్పందాలు కుదిరాయి. దాంతోపాటు వర్తుల పాడి పద్ధతుల విస్తరణపై లోతుగా చర్చలు సాగాయి. అలాగే పాడి పరిశ్రమ సామర్థ్యం పెంపు దిశగా అత్యాధునిక సాంకేతికత పాత్రను ఈ కార్యక్రమం ప్రస్ఫుటం చేసింది. ఈ వర్క్ షాప్‌ను జాతీయ పాడి అభివృద్ధి బోర్డు సహకారంతో కేంద్ర పశుసంవర్ధక-పాడి పరిశ్రమ మంత్రిత్వశాఖ నిర్వహించింది.


నరేంద్ర మోదీ గుర్తుచేశారు. అంతేకాకుండా సహకార సంస్థల మధ్య ఆరోగ్యకర పోటీ అవశ్యమని స్పష్టం చేశారు.

సహకార రంగంలో సాంకేతిక పరిజ్ఞాన ఏకీకరణతో 'సహకారంతో సౌభాగ్యం' కార్యక్రమాలను ప్రోత్సహించే పథకాల గురించి కూడా వర్క్ షాప్‌లో చర్చించారు. అదే సమయంలో సహకార సంస్థలలో యువత, మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరాన్ని గుర్తించారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సహకార సంస్థల ఆస్తుల వివరాలను స్వయంగా నమోదు చేయాల్సి ఉందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. సహకార వ్యవసాయ విధానాన్ని మరింత స్థిరమైన నమూనాగా ప్రోత్సహించాలని కూడా సూచించారు.

### పాఠశాలలు.. కళాశాలలు.. 'ఐఐఎం'లలో సహకార రంగంపై పాఠాలు

సహకార రంగంలో వ్యవసాయం, సంబంధిత కార్యకలాపాల విస్తరణ కోసం సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలను (అగ్రిస్టాక్) వినియోగించాలని సమీక్షా సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంలో సంబంధిత సేవలన్నీ రైతులకు సులువుగా లభించేందుకు ఇవి దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్లలో సహకార కోర్సులు ప్రారంభించాలని కూడా ఆయన ప్రతిపాదించారు.

# దేవభూమి ఉత్తరాఖండ్‌లో రుతు విరామమే ఉండకూడదు



**పచ్చని అడవులు, మంచు కప్పుకున్న శిఖరాలు, జాలువారే నదులు, అద్భుతమైన లోయలను కలిగిన, ఉత్తరాఖండ్ ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది. చార్ ధామ్ ప్రాజెక్టు అయినా, పర్యాటక సంబంధిత సౌకర్యాల అభివృద్ధి అయినా... అనేక అవకాశాలతో ఈ భూమి ప్రతిరోజూ అభివృద్ధిలో కొత్త కోణాలను లిఖిస్తోంది. శీతాకాల పర్యాటకంతో ఉత్తరాఖండ్ ఇప్పుడు అవకాశాలకు కొత్త తలుపులు తెరుస్తోంది. ప్రకృతి ఒడిలో ఉన్న ఈ రాష్ట్రంలో పర్యాటకులకు, రుతు విరామం అనేదే ఉండకూడదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు...**

గత కొన్నేళ్లుగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధిలో సరికొత్త చరిత్రను లిఖిస్తోంది. ఎకో టూరిజం నుంచి చార్‌ధామ్ దివ్య క్షేత్రం వరకు, మౌంటైన్ బైకింగ్ నుంచి రాక్ క్లైంబింగ్ వరకు, స్కేటింగ్ నుంచి ఐస్ స్పోర్ట్స్ వరకు ప్రభుత్వం కీలక పనులు చేపట్టింది. గత పదేళ్లలో ఉత్తరాఖండ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించగా, దాని ఫలితాలు నేడు కళ్లముందు కనిపిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం చేసిన ప్రయత్నాల ఫలితంగా ఉత్తరాఖండ్ లో పర్యాటకం, ఉపాధి అవకాశాలు ఘననీయంగా పెరిగాయి. 2014 కు ముందు, చార్‌ధామ్ యాత్రకు ప్రతి ఏడాది, సగటున 18 లక్షల మంది యాత్రికులు వచ్చేవారు కాగా, నేడు భక్తుల సౌకర్యం కోసం చేపట్టిన పనుల కారణంగా, ప్రస్తుతం ఆ సంఖ్య ఏడాదికి సగటున 50 లక్షలకు పెరిగింది...

మార్చి ఆరో తేదీన ఉత్తరాఖండ్ లోని హార్సిల్ లో జరిగిన శీతాకాల పర్యాటక కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పర్యాటక రంగ బలోపేతం, ఏడాది పొడవునా పర్యాటక కార్యక్రమాల నిర్వహణ ఉత్తరాఖండ్ రాష్ట్రానికి ఎంతో అవసరమని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి విరామ సమయం అనేది లేకుండా ప్రతి రుతువులోనూ పర్యాటకం కొనసాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. కొండ ప్రాంతాల్లో పర్యాటకం కాలానుగుణంగా ఉంటుంది. మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో పర్యాటకులు ఎక్కువగా ఉంటారు, కానీ ఆ తరువాత సంఖ్య తగ్గడం ప్రారంభమవుతుంది. అందుకే శీతాకాలంలో హోటళ్లు, రిసార్టులు, వసతి గృహాలు చాలా వరకు ఖాళీగా ఉంటాయి. ఈ అసమతుల్యత కారణంగా ఉత్తరాఖండ్ సంవత్సరంలో ఎక్కువ భాగం ఆర్థికంగా స్తబ్దుగా ఉంటుంది. శీతాకాలంలో ఉత్తరాఖండ్ సందర్శన ద్వారా ఈ దేవభూమి దివ్య తేజస్సును స్పష్టంగా ఆస్వాదించవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ లో ఆధ్యాత్మిక తీర్థయాత్రలకు శీతాకాలం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది, ఎందుకంటే ఈ సమయంలో అనేక పవిత్ర క్షేత్రాల్లో ప్రత్యేకమైన

## ప్రధానమంత్రి విజ్ఞప్తి

- శీతాకాలంలో పర్యాటకం కోసం యువత పర్వత ప్రాంతాల్లో పర్యటించాలి.
- గఢ్వాలిలో "శీతాకాల సూర్యస్నాన పర్యాటక (ఘుమ్ తాపో టూరిజం) భావన పెరగాలి.
- కార్పొరేట్ సంస్థలు ఉత్తరాఖండ్ లో సమావేశాలు, సదస్సులు, ఎగ్జిబిషన్లు నిర్వహించాలి.
- శీతాకాలంలో జరిగే వివాహాలకు ప్రాధాన్య గమ్యంగా ఉత్తరాఖండ్ ను ఎంపిక చేసుకోవాలి.
- శీతాకాలంలో సినిమా షూటింగ్ లకు ఉత్తరాఖండ్ అనువైన ప్రదేశంగా మారాలి.
- ఉత్తరాఖండ్‌లోని వేడినీటి ఊటలను ఆరోగ్య-శ్రేయో ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలి.
- మంచు దుప్పటి కప్పుకున్న ప్రాంతాల్లో శీతాకాలపు యోగాభ్యాస శిబిరాలను నిర్వహించాలి.
- శీతాకాలంలో ప్రత్యేక వన్యప్రాణుల సందర్శన శిబిరాలను నిర్వహించాలి.
- దేశంలోని యువత, కంటెంట్ సృష్టికర్తలు శీతాకాల పర్యాటకాన్ని ప్రోత్సహించాలి.
- కంటెంట్ సృష్టికర్తలు లఘు చిత్రాలు తీయడానికి పోటీ నిర్వహించాలి.

**ముద్రా రుణాలు:** పర్యాటకం, ఉపాధిని ప్రోత్సహించడానికి ఉత్తరాఖండ్ లో వసతి గృహాలను (హోమ్ స్టే) ప్రోత్సహిస్తారు. ఇందుకోసం ముద్రా రుణాలను ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వ నిర్ణయంతో కొండ రాష్ట్రాల్లో హోమ్ స్టేల సరళి పెరుగుతుందని భావిస్తున్నారు.

> **ఉత్తరాఖండ్ పర్యాటక రంగాన్ని బహుముఖీయంగా, ఏడాదిపొడుగునా విస్తరించడం చాలా అవసరం. రాష్ట్రానికి విరామ సమయం అనేది లేకుండా ప్రతి రుతువులోనూ పర్యాటకం కొనసాగాలి.**
>
> **- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

క్రతువులు నిర్వహిస్తారు. గత కొన్నేళ్లలో అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా చార్‌ధామ్ రహదారిని నిర్మించారు. ఆధునిక ఎక్స్‌ప్రెస్ మార్గాలు, రైల్వేలు, వాయు రవాణా, హెలికాప్టర్ సేవలను విస్తరించారు. కొండ ప్రాంతాల్లో పర్యావరణ హితమైన దుంగలతో నిర్మించిన ఆవాస (ఎకో లాగ్ హట్) సదుపాయాలు, సమావేశ కేంద్రాలు, హెలిప్యాడ్ మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించారు. టిమ్మర్-సైన్ మహాదేవ్, మనా గ్రామం, జాదంగ్ గ్రామాలలో పర్యాటక మౌలిక సదుపాయాలను నూతనంగా అభివృద్ధి చేస్తున్నారు. పర్యాటకం ద్వారా ఉత్తరాఖండ్ సరిహద్దు ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.●

**కేదార్ నాథ్ రోప్ వే నిర్మాణం పూర్తైన తర్వాత ప్రస్తుతం ఉన్న 8 నుంచి 9 గంటల ప్రయాణ సమయం కాస్త 30 నిమిషాల్లో పూర్తవుతుంది.**




వారసత్వ సంపదతో పాటు అభివృద్ధి

# కేదార్‌నాథ్-హేమ్‌కుండ్ సాహిబ్ లో రోప్ వే నిర్మాణం

**భారతదేశ విశ్వాసానికి ప్రతీకలైన కేదార్ నాథ్ ధామ్, హేమ్‌కుండ్ సాహిబ్ ప్రాంతాలను చేరుకునేందుకు యాత్రికులు సుదీర్ఘమైన, కఠిన మార్గాన్ని కాలినడకన ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. 'అభివృద్ధితో పాటు వారసత్వం' అనే సంకల్పంతో ముందుకెళ్తున్న ప్రభుత్వం ప్రస్తుతం ఇక్కడ రోప్ వే నిర్మించనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది...**

**నిర్ణయం: గోవింద్ ఘాట్ నుండి హేమ్‌కుండ్ సాహిబ్ జీ వరకు రోప్ వే నిర్మాణం.**

**ప్రభావం:** గోవింద్ ఘాట్ నుంచి హేమ్‌కుండ్ సాహిబ్ వరకు రూ.2,730.13 కోట్ల వ్యయంతో రోప్ వే నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ రోప్ మార్గం ద్వారా గంటకు 1,100 మంది, రోజుకు 11 వేల మంది ప్రయాణించవచ్చు. హేమ్‌కుండ్ సాహిబ్ ఉత్తరాఖండ్ లోని చమోలీ జిల్లాలో ఉంది. ఇది సముద్రమట్టానికి 15 వేల అడుగుల ఎత్తులో ఉంది. ఇక్కడ ఏర్పాటు చేసిన గురుద్వారా ఏడాదిలో 5 నెలలు సందర్శన కోసం తెరుస్తారు. ఏటా సుమారు 2 లక్షల మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ప్రస్తుతం, హేమ్‌కుండ్ సాహిబ్ కు గోవింద్ ఘాట్ నుండి ప్రయాణం 21 కిలోమీటర్లు. పర్యాటకులకు ప్రయాణించడం కష్టసాధ్యంగా ఉంది. ప్రస్తుతం కాలినడకనగానీ, చిన్న గుర్రాలపై గానీ లేదా పల్లకిలో యాత్రను పూర్తి చేస్తున్నారు. ప్రతిపాదిత రోప్ వే హేమకుండ్ సాహిబ్ ను సందర్శించే యాత్రికులకు, వేలీ ఆఫ్ ఫ్లవర్స్ ను సందర్శించే పర్యాటకులకు ఇది సౌకర్యాన్ని కల్పిస్తుంది. దీని ద్వారా కేవలం 42 నిమిషాల్లో ప్రయాణం పూర్తవుతుంది.




సోన్ ప్రయాగ్
**కేదార్‌నాథ్ వరకు రోప్ వే ప్రాజెక్టుకు ఆమోదం**

| వ్యయం | పొడవు |
|---|---|
| రూ.4,081.28 కోట్లు | 12.9 కి.మీ |

**1800**
మంది ప్రయాణికులను గంటలో, 18,000 మంది ప్రయాణికులను ఒక రోజులో తీసుకెళ్లవచ్చు.

**16**
కి.మీ. గౌరీకుండ్ నుంచి కేదార్‌నాథ్ ఆలయానికి కష్టతరమైన పర్వతారోహణ

**36**
నిమిషాల ప్రయాణ సమయం. ప్రస్తుతం దీనికి 9 గంటల సమయం పడుతోంది.

**06**
సంవత్సరాల్లో ప్రాజెక్టు పూర్తి కానుంది. ఇది ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్మించనున్నారు.

**నిర్ణయం: పశువుల ఆరోగ్యం, వ్యాధుల నియంత్రణ కార్యక్రమం (ఎల్ హెచ్ డి సి పి) సవరణకు ఆమోదం.**

**ప్రభావం:** వ్యాక్సినేషన్, పర్యవేక్షణ, ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా పశువుల వ్యాధుల నివారణ, నియంత్రణకు ఈ పథకం దోహదపడుతుంది. అలాగే, ఈ పథకం ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది. ఉపాధిని సృష్టిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది. ఇంకా పశువుల వ్యాధులకు చికిత్సల కోసం రైతులు ఆర్థికంగా నష్టపోకుండా నిరోధిస్తుంది.

**కేంద్ర మంత్రిమండలి రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేవభూమి ఉత్తరాఖండ్ లో రెండు కొత్త రోప్ వే ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. సోన్ ప్రయాగ్ నుంచి కేదార్ నాథ్ వరకు, గోవింద్ ఘాట్ నుంచి హేమ్‌కుండ్ సాహిబ్ జీ వరకు చేపట్టనున్న ఈ నిర్మాణాలు భక్తుల సమయాన్ని ఆదా చేస్తాయి. వారి ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.**

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి



# అణగారిన వర్గాల సాధికారతే...

## అభివృద్ధి చెందిన దేశం దిశగా తొలి అడుగు

***అచంచలమైన నిబద్ధతతో పేదరిక నిర్మూలనకు పాటుపడుతూ, అభివృద్ధిలో ప్రధానంగా 'మహిళల సాధికారత'పై దృష్టి కేంద్రీకరించడమే నేటి నవ భారత నిర్వచనం. 2014 నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రయత్నాలు చేస్తూ, ఈ లక్ష్యాల సాధనే ప్రధాన ధ్యేయంగా అనేక పథకాలను, కార్యక్రమాలను ప్రారంభించింది. ప్రస్తుతం ఇవి అనేక లక్ష్యాలను అధిగమించి నూతన శిఖరాలను చేరుకున్నాయి. ప్రధాని ఇటీవల రెండు రోజుల గుజరాత్ పర్యటన సందర్భంగా గత దశాబ్ద కాలంలో ఈ ప్రయత్నాల పురోగతిని, భవిష్యత్ దిశను వివరించారు. సూరత్ లో ఆయన సంతృప్త ఆహార భద్రత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. నౌసారిలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లఖ్‌పతి దీదీలతో సంభాషించి, వివిధ అంశాలతో ప్రభుత్వ నిబద్ధతను మరింత బలపరిచారు...***

భారత ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో పేదల సాధికారత కోసం, పేదరిక నిర్మూలన కోసం యుద్ధ ప్రాతిపతికన పనిచేస్తోంది. పేదలు ఎవరి ముందు భిక్షాటన చేయాల్సిన అవసరం లేకుండా వారి చుట్టూ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. పక్కా ఇళ్లు, మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు, నల్లా కనెక్షన్లు, పీఎం పోషణ్, సాక్షం అంగన్వాడీ, మాతృ వందన, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ, రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, వ్యాపారాన్ని ప్రారంభించడానికి పీఎం స్వానిధి, పీఎం ముద్ర వంటి పథకాలు అణగారిన వర్గాల కోసం మరింత చేరువయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ సూరత్‌లో ఆహార భద్రత ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ, పేదల ఇళ్లలో పొయ్యి వెలగకపోవడం, పిల్లలు ఏడ్వడం వంటి ఘటనలు భారతదేశానికి ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ప్రధాని పేర్కొన్నారు.కోవిడ్ కాలంలో ప్రారంభించిన ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనను ప్రధాని ప్రస్తావిస్తూ,





# నవ్‌సారీ మహిళా శక్తికి వందనాలు....

## కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు తన జీవితంలో ఉన్నాయన్న: ప్రధాని

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నవ్‌సారీలోని వన్సీ-బోర్సీ గ్రామంలో సుమారు 15 లక్షల మంది లఖ్‌పతి సోదరీమణులను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు తన జీవిత ఖాతాలో ఉన్నాయని పేర్కొన్నారు.

మన ప్రాచీన గ్రంథాలు మహిళలను నారాయణిగా గౌరవిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అందువలన భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, త్వరితగతిన అభివృద్ధి చెందడానికి, నేడు భారత్ మహిళా కేంద్రీకృత అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. మన ప్రభుత్వం మహిళల జీవితాల్లో గౌరవాన్నీ, సౌలభ్యతనూ రెండింటికీ అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నేడు మహిళలు సమాజంలో, ప్రభుత్వంలో, ప్రధాన స్రవంతి సంస్థలలో ఎక్కువ అవకాశాలను పొందుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాజకీయాలు, క్రీడలు, న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక శాఖల్లో.. ఇలా ప్రతి రంగంలోనూ, ప్రతి శాఖలోనూ, దేశంలోని ప్రతి కోణంలోనూ రాణిస్తున్నారు. 2014 తర్వాతే కేంద్ర ప్రభుత్వంలో అత్యధిక సంఖ్యలో మహిళలను మంత్రులుగా నియమించింది. పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం కూడా గణనీయంగా పెరిగింది. అదేవిధంగా మన న్యాయవ్యవస్థలో మహిళా భాగస్వామ్యం గణనీయంగా పెరిగింది. భారత్ నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్ ను నెలకొల్పిందని, ఇందులో సగానికి పైగా తమ సంస్థల డైరెక్టర్లలో ఒక మహిళ ఉందని ప్రధాని అన్నారు. అంతరిక్ష పరిశోధనలు, విజ్ఞాన శాస్త్రంలో మన దేశం కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది, ఇక్కడ అనేక ప్రధాన మిషన్లకు మహిళా శాస్త్రవేత్తలు నాయకత్వం వహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో మహిళా పైలట్లు ఉన్న దేశం భారత్ కావడం గర్వకారణమనమని ప్రధాని ఈ సందర్భంగా అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జరిగిన సంభాషణలో లఖ్‌పతి దీదీలు, షర్బత్ తయారీ, డ్రోన్ల నిర్వహణ, ఎంబ్రాయిడరీ పనుల నిర్వహణ, చిరు ధాన్యాలు అమ్మడం, ముత్యాల పని చేయడం ద్వారా ఏడాదికి రూ.లక్షకు పైగా సంపాదిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, 3 కోట్ల మంది లఖ్‌పతి దీదీలను తయారు చేయడమే కలగా ఉండేదనీ, కానీ మీరు 5 కోట్ల సంఖ్యకు చేరుకుంటారని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### జి-మైత్రి, జి-సఫల్ ప్రారంభోత్సవం

నవ్‌సారీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మరో కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జీ-సఫల్, జీ-మైత్రి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామీణ జీవనోపాధికి అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంకుర సంస్థలకు జి-మైత్రి పథకం ఆర్థిక సహాయాన్ని, మద్దతును అందిస్తుంది. అదేవిధంగా, జి-సఫల్ పథకం గుజరాత్ లోని రెండు ఆకాంక్షాభరిత జిల్లాలు, 13 ఆకాంక్షాభరిత మండలాల్లో అంత్యోదయ కుటుంబాలకు చెందిన స్వయం సహాయక బృంద మహిళలకు ఆర్థిక సహాయాన్ని, వ్యవస్థాపకత్వ శిక్షణను అందిస్తుంది.

### ఆరుగురు మహిళలకు ప్రధాని సామాజిక మాధ్యమ ఖాతాల నిర్వహణ బాధ్యతలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా ఖాతాల నిర్వహణ బాధ్యతను ఆరుగురు స్ఫూర్తిదాయక మహిళలకు అప్పగించారు. ఈ నిర్ణయం ద్వారా, ప్రధానమంత్రి మహిళా సాధికారత పట్ల తన నిబద్ధతను మరింత బలోపేతం చేశారు. ప్రధాని సామాజిక మాధ్యమ ఖాతాలను నిర్వహించే మహిళల్లో చదరంగం క్రీడాకారిణి వైశాలి రమేశ్ బాబు, "మష్రూమ్ లేడీ ఆఫ్ బిహార్" గా ప్రసిద్ధి చెందిన అనితా దేవి, బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్లో అణు శాస్త్రవేత్త ఎలినా మిశ్రా, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో అంతరిక్ష శాస్త్రవేత్త శిల్పి సోనీ, ఫ్రాంటియర్ మార్కెట్స్ వ్యవస్థాపకురాలు, సీఈఓ అజైతా షా, సమత్రయం సెంటర్ ఫర్ యూనివర్సల్ యాక్సెసబిలిటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ అంజలి అగర్వాల్ ఉన్నారు.

దేశ ప్రజలకు అత్యవసర సహాయం అందాల్సిన సమయంలో, ఈ ప్రచారం ద్వారా కేంద్ర ప్రభుత్వం వారికి భాగస్వామిగా నిలిచిందని అన్నారు. ప్రతి పేదవాడి ఇంట్లో గ్యాస్ స్టౌ వెలిగేలా కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి ఏటా సుమారు రూ.2.25 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది.

## గిర్ లో ఫోటోగ్రఫీ, వన్‌తారాలో వన్యప్రాణుల సంరక్షణ

మార్చి 1 నుంచి 3 వరకు మూడు రోజుల పాటు గుజరాత్ లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ వన్యప్రాణి బోర్డు 7వ సమావేశానికి అధ్యక్షత వహించారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను జాతీయ వన్యప్రాణి బోర్డు సమీక్షించింది. దేశంలోనే తొలిసారిగా రివర్ డాల్ఫిన్ అంచనా నివేదికను ప్రధానమంత్రి విడుదల చేశారు. మధ్యప్రదేశ్ లోని గాంధీ సాగర్ అభయారణ్యం, గుజరాత్ లోని బన్నీ గడ్డిభూములు సహా ఇతర ప్రాంతాలకు చిరుతలను పరిచయం చేయనున్నట్లు ప్రకటించారు. జునాగఢ్ లో జాతీయ వన్యప్రాణి రిఫరల్ సెంటర్ కు ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు, ఇది వన్యప్రాణుల ఆరోగ్యం, వ్యాధి నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాల సమన్వయానికి, నిర్వహణకు కేంద్రంగా పనిచేస్తుంది.

ఆసియా సింహాలకు పుట్టినిల్లుగా పేరొందిన గుజరాత్ లోని గిర్ జాతీయ పార్కును ప్రధాని నరేంద్ర మోదీ మార్చి 3న సందర్శించారు. ఆసియా సింహాల ఫొటోగ్రఫీలో పాల్గొన్న ప్రధాని, గిర్ కు రావడం వల్ల.. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన సమష్టి కృషికి సంబంధించిన అనేక జ్ఞాపకాలు మదిలో మెరిసాయని ఆయన అన్నారు. అదే సమయంలో జామ్ నగర్ లోని వన్‌తారాలో వైల్డ్ లైఫ్ రెస్క్యూ, రిహాబిలిటేషన్ అండ్ కన్జర్వేషన్ సెంటర్ ను ప్రధానమంత్రి ప్రారంభించారు.

**2,000** పైచిలుకు జాతుల జీవాలు వన్‌తారాలో ఉన్నాయి. 1.5 లక్షలకు పైగా రక్షించబడిన, అంతరించిపోతున్న, ప్రమాదంలో ఉన్న జంతువులను వన్‌తారాలో కాపాడుతున్నారు.



**ఆసియా సింహం పిల్లలు, తెల్ల సింహం పిల్లలు, చిరుత పిల్లలు, అడవి పిల్లి పిల్లలతో సహా వివిధ జాతులతో ప్రధాని మోదీ ఆడుకున్నారు. పిల్లలకు ఆహారం కూడా ఇచ్చారు. మేఘ చిరుత పిల్లలు అరుదైన, అంతరించిపోతున్న జాతి.**

గుజరాత్ ప్రభుత్వాన్ని ప్రశంసించిన ప్రధాని మోదీ, ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ పథకాన్ని విస్తరించిందని అన్నారు. ఎక్కువ మంది ప్రజలు లబ్ధి పొందేందుకు పథకంలో ఆదాయ పరిమితిని పెంచిందని అన్నారు. ●


# ఆవిష్కరణల క్షేత్రంగా మారుతున్న భారతదేశం

***సున్నా అనే భావనను ప్రపంచానికి పరిచయం చేసిన భారత్, ఇప్పుడు అపరిమితమైన ఆవిష్కరణల కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. అందుకే భారత్ ప్రపంచంలోనే సరికొత్త కర్మాగారంగా ఆవిర్భవిస్తోంది. నేడు భారతీయులను కేవలం శ్రామిక శక్తిగా మాత్రమే కాకుండా ప్రపంచ శక్తిగా చూస్తున్నారు. ప్రపంచ దృష్టి 21వ శతాబ్దపు భారతదేశంపై ఉంది, దేశం ఏమి అందిస్తుందో అన్వేషించడానికి, అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. దేశం ప్రతిరోజూ కొత్త మైలురాళ్లు, విజయాలను అందిస్తోంది. అంతేకాక, సెమీకండక్టర్ల నుండి విమాన వాహక నౌకల వంటి అధునాతన రక్షణ సాంకేతిక పరిజ్ఞానాల వరకు వివిధ రంగాలు భారతదేశంలో వృద్ధి, అభివృద్ధికి ఉత్తేజకరమైన కొత్త అవకాశాలను అందిస్తోంది.***



మార్చి 1న ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఎన్ఎక్స్‌టీ కాన్‌క్లేవ్ లో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, వివిధ ప్రపంచ వేదికలపై దేశ జెండా ఎగురవేయాలన్నది భారతదేశ ఆకాంక్ష అని, ఈ ఆలోచనతో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే కల, సంకల్పం ప్రతి పౌరుడికి, పారిశ్రామికవేత్తకు ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి మార్కెట్, ఇల్లు, డైనింగ్ టేబుల్ లో భారతీయ బ్రాండ్లు కనిపించేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్నేళ్ల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వోకల్ ఫర్ లోకల్', 'లోకల్ ఫర్ గ్లోబల్' అనే భావనను ప్రవేశపెట్టారు. భారతీయ ఆయుష్ ఉత్పత్తులు, యోగా విజయవంతంగా స్థానికం నుండి ప్రపంచ గుర్తింపుకు విస్తరించాయి. 'భారత్‌లో తయారీ' ప్రపంచ మంత్రంగా మారాలని ప్రధాని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజలు ఆరోగ్య సంరక్షణను కోరుకున్నప్పుడు, వారు 'హీల్ ఇన్ ఇండియా' గురించి ఆలోచిస్తారు, వివాహాలను ప్లాన్ చేసేటప్పుడు, వారు 'వెడ్ ఇన్ ఇండియా' అని భావిస్తారు. గ్లోబల్ సౌత్ లో భారత్ ప్రాముఖ్యతను కూడా తెలిపింది. ద్వీప దేశాల అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చింది. వాతావరణ సంక్షోభాన్ని పరిష్కరించడానికి, భారతదేశం మిషన్ లైఫ్ దార్శనికతను ప్రపంచానికి పరిచయం చేసింది. అంతర్జాతీయ సౌర కూటమి, విపత్తు ప్రతిఘాతుక మౌలిక సదుపాయాల కూటమి వంటి కార్యక్రమాలలో భారత్ ముందంజలో ఉంది. భారతదేశం ప్రపంచానికి ఉత్పత్తులను సరఫరా చేయడమే కాకుండా ప్రపంచ సరఫరా గొలుసులో నమ్మకమైన విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతోంది. చౌకైన ఇంటర్నెట్ డేటా దేశంలో మొబైల్ ఫోన్లకు డిమాండ్‌ను పెంచింది. పిఎల్ఐ వంటి పథకాలు డిమాండ్ ను అవకాశంగా మార్చాయి, ఔషధాల నుండి ఎలక్ట్రానిక్స్ వరకు వివిధ రంగాలలో భారతదేశాన్ని ఎగుమతిదారుగా మార్చాయి. భారత్ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇండియా స్టాక్ తో

## సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టి కేంద్రీకరించిన అంశాలు...



- సెమీకండక్టర్ల నుంచి విమాన వాహక నౌకల వరకు అన్నీ భారత్ లోనే తయారవుతున్నాయి.
- నేడు ఆయుష్ ఉత్పత్తులు, యోగా స్థానికం నుండి అంతర్జాతీయ స్థాయికి చేరుకున్నాయి.
- భారతదేశపు సూపర్ ఫుడ్స్, కాఫీ, చిరుధాన్యాలు-శ్రీ అన్న, మఖానా స్థానికం నుండి ప్రపంచ దేశాలకు వెళుతున్నాయి.



**60%** **ప్రపంచంలో భారత్ సరఫరా చేసే పసుపు వాటా.**

- ప్రపంచంలో కాఫీ ఎగుమతి చేసే దేశాల్లో భారత్ ఏడో స్థానంలో ఉంది.
- భారతదేశ మొబైల్స్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, మందులకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తోంది.
- భారతదేశం ప్రపంచానికి కొత్త కర్మాగారంగా మారుతోంది. మనది కేవలం శ్రామిక శక్తి మాత్రమే కాదు, ప్రపంచ శక్తివంతులం.
- భారతదేశం ఒకప్పుడు దిగుమతి చేసుకునే వస్తువుల నుండి ప్రస్తుతం ఎగుమతి కేంద్రంగా మారుతూ వస్తోంది.
- రైతన్నల పంటలు ప్రపంచ మార్కెట్లకు చేరుకుంటున్నాయి.
- పుల్వామాలోని మంచు బఠానీలు, మహారాష్ట్రలోని పురందర్ అంజీరాలు, కాశ్మీర్ క్రికెట్ బ్యాట్లకు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది.
- స్వదేశంలో ఉత్పత్తయ్యే రక్షణ పరికరాలు, దేశ ఇంజినీరింగ్, సాంకేతికత సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్తున్నాయి.
- గత దశాబ్ద కాలంలో తొలిసారిగా 2.5 కోట్ల కుటుంబాలకు విద్యుత్ అందించగలిగాం.
- దేశంలో ఇంటర్నెట్ డేటా చౌకగా లభించడంతో మొబైల్ ఫోన్లకు డిమాండ్ పెరిగింది.
- ఇప్పుడు ఐటీఆర్ దాఖలు చేయడం అత్యంత సులభతరమైంది. రిఫండ్ కూడా కొద్ది రోజుల్లోనే నేరుగా వారి వారి ఖాతాల్లో జమ అవుతుంది.



**12** **లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు కల్పించారు.**

- సున్నా అనే భావనను ప్రపంచానికి పరిచయం చేసిన భారత్, నేడు అపరిమితమైన ఆవిష్కరణల క్షేత్రంగా మారుతోంది.
- కోవిడ్ మహమ్మారి కాలంలో భారత్ ప్రపంచానికి అందించిన టీకా, దేశ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల నమూనాను ప్రపంచానికి చాటింది.
- 2025-26 బడ్జెట్ లో 50 వేల కొత్త అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను ప్రకటించింది.



**వోకల్ ఫర్ లోకల్, లోకల్ ఫర్ గ్లోబల్ కల సాకారం కావడాన్ని మనం నేడు చూస్తున్నాం. మన ఆయుష్ ఉత్పత్తులు, యోగా స్థానికం నుంచి అంతర్జాతీయ స్థాయికి చేరుకున్నాయి. నేడు భారతదేశ సూపర్ ఫుడ్, మఖానా, స్థానిక మార్కెట్ల నుండి ప్రపంచానికి చేరాయి. భారత్ ''శ్రీ అన్న'' సంస్థ కూడా అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది.**

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**దేశ పరిశోధకుల ఆందోళన తొలగింపు:**
ప్రభుత్వం వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ నిర్ణయం తీసుకుంది. దీంతో దేశంలోని ప్రతి పరిశోధకుడికి ప్రపంచ ప్రఖ్యాత జర్నల్స్ ఉచితంగా అందుబాటులోకి వచ్చాయి.

రూ. **6** **వేల కోట్లకు పైగా దీనికోసం ఖర్చు చేయనున్నారు.**



అనుసంధానమయ్యేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. భారతదేశ అంతరిక్ష శక్తి ప్రధానమైనది. ఇది ఇతర దేశాలకు చెందిన అంతరిక్ష పరిశోధనలకు సైతం తోడ్పాటును అందిస్తోంది, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి సహాయపడుతోంది. భారత్ కృత్రిమ మేధను ప్రజాసంక్షేమం కోసం వినియోగిస్తూ, తన అనుభవాన్ని, నైపుణ్యాన్ని ప్రపంచ దేశాలతో పంచుకుంటోంది. ●

# మారిషస్ లో మినీ ఇండియా



***పొరుగునే ఉన్న సముద్ర దేశం, హిందూ మహా సముద్రంలో ప్రధాన భాగస్వామి అయిన మారిషస్‌తో భారత్ కు బలమైన, సన్నిహితమైన చారిత్రక, భౌగోళిక, సాంస్కృతిక సంబంధాలున్నాయి. ఆఫ్రికా ఖండానికి ప్రవేశ ద్వారం వంటి మారిషస్ తో భారతదేశ సత్సంబంధాలకు ఈ సుసంపన్నమైన చరిత్రే ప్రాతిపదిక. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన భారత్ – మారిషస్ సంబంధాల్లో మరో కీలక ఘట్టంగా నిలిచింది.***

భారత్, మారిషస్ మధ్య అనుసంధానాన్ని పెంపొందించడంలో చరిత్ర మాత్రమే కాదు, భవిష్యత్ అవకాశాలు కూడా కీలకమైనవి. మారిషస్ మొత్తం జనాభాలో 70 శాతం మంది భారత సంతతికి చెందిన వారే కావడాన్ని బట్టి రెండు దేశాల మధ్య అనుబంధాన్ని అర్థం చేసుకోవచ్చు. 1968లో మారిషస్ స్వాతంత్ర్యం పొందినప్పటికీ, 1948లోనే ఆ దేశంతో భారత్ దౌత్య సంబంధాలను నెలకొల్పడం కూడా ఇరుదేశాల మధ్య బలమైన సంబంధాలకు నిదర్శనం. మారిషస్ 57వ జాతీయ దినోత్సవం సందర్భంగా మార్చి 12న నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొనడానికి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా.. అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ ఆత్మీయ సంబంధాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. పదేళ్ల కిందట ఇదే రోజు తాను మారిషస్ కు వచ్చిన సమయంలో.. అప్పటికి వారం ముందే హోలీ ముగిసిందని, నాడు భారత్ నుంచి ఫగ్వా ఆనందోత్సాహాలను వెంట

### భారత్, మారిషస్ మధ్య పెరుగుతున్నవాణిజ్యసంబంధాలు

2005 నుంచి వాణిజ్యం, ఆర్థిక రంగాల్లో మారిషస్ కు అతిపెద్ద భాగస్వాముల్లో భారత్ ఒకటి. 2023-24లో భారత్ మారిషస్‌కు 778.03 మిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేయగా, దిగుమతుల విలువ 73.10 మిలియన్ డాలర్లుగా ఉంది. భారత్ ప్రధానంగా పెట్రోలియం ఉత్పత్తులు, ఔషధాలు, ధాన్యాలు, పత్తి, రొయ్యలను మారిషస్ కు ఎగుమతి చేస్తుండగా.. వెనిల్లా, వైద్య పరికరాలు, శుద్ధి చేసిన రాగి వంటి ఉత్పత్తులను మారిషస్ దిగుమతి చేసుకుంటోంది. 2000 సంవత్సరం నుంచి మారిషస్ నుంచి భారత్ 175 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పొందింది. తద్వారా భారత్ లో పెట్టుబడులు పెట్టిన మూడో అతిపెద్ద దేశంగా నిలిచింది.



**భారత్, మారిషస్ చారిత్రక సంబంధాలకు గుర్తుగా.. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషేన్ (జీసీఎస్ కే)ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ ప్రభుత్వం అందించింది.**

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మారిషస్ పర్యటన ముఖ్యాంశాలు...

- మారిషస్ లోని ఏడో తరం భారతీయ వలసదారులకు ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కార్డులను అందించాలని భారత్ నిర్ణయించింది.
- మారిషస్ ప్రధాన మంత్రి నవీన్‌చంద్ర రామ్ గూలం, ఆయన సతీమణి వీణా రాం గూలం, అధ్యక్షుడు ధరమ్ బీర్ గోఖూల్, ఆయన సతీమణి వృందా గోఖూల్ కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓసీఐ కార్డులను అందజేశారు.
- మారిషస్ స్టేట్ హౌజులో భారత ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన ఆయుర్వేద ఉద్యానవనాన్ని కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందర్శించారు.
- మారిషస్‌లో 100 కి.మీ. పొడవైన నీటి పైప్‌లైన్ ఆధునికీకరణ పనులు జరుగుతాయి. వచ్చే అయిదేళ్లలో మారిషస్‌కు చెందిన 500 మంది సివిల్ సర్వెంట్లు భారత్ లో శిక్షణ పొందుతారు.
- ఇరుదేశాల మధ్య పరస్పర వాణిజ్య వ్యవహారాలను స్థానిక కరెన్సీలోనే నిర్వహించుకునేలా కూడా ఒప్పందం కుదిరింది.

### అభివృద్ధి చెందుతున్న దేశాలను ఏకం చేయడంలో కీలక పాత్ర

ట్రియానన్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో మారిషస్ ప్రధానమంత్రి నవీన్ చంద్ర రాం గూలంతో కలిసి పాల్గొన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. అక్కడి భారత సంతతి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మారిషస్ లోని భారత సంతతికి చెందిన ఏడో తరం ప్రజలకు.. ప్రత్యేక ఏర్పాటు ద్వారా ఓసీఐ కార్డులను అందించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించే కార్యక్రమానికి భారత్ చేయూతనిస్తుందని, తద్వారా మారిషస్ లోని భారతీయ మూలాలున్న ప్రజలు తమ సాంస్కృతిక మూలాలను సంరక్షించుకుని, ముందుకు తీసుకెళ్లగలరని ఆయన అన్నారు. ఉమ్మడి సవాలుగా పరిణమించిన వాతావరణ మార్పును ఎదుర్కోవడం కోసం అంతర్జాతీయ సౌర కూటమి, ప్రపంచ జీవ ఇంధన కూటముల్లో మారిషస్ భాగస్వామ్యం వహించడాన్ని భారత్ ప్రశంసించింది. 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా చారిత్రక సర్ శివసాగర్ రాం గూలం బొటానికల్ గార్డెన్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ మొక్కను నాటారు.

**మారిషస్ లోని రెడ్యూట్ లో అటల్ బిహారీ వాజపేయీ ప్రజా సేవలు, ఆవిష్కరణల సంస్థను ఇరుదేశాల ప్రధానమంత్రులు కలిసి ప్రారంభించారు.**

తీసుకొచ్చానని ఆయన గుర్తు చేసుకున్నారు.అలాగే ఈసారి మారిషస్ నుంచి హోళీ రంగులను భారత్ కు మూటగట్టుకుని వెళ్తానన్నారు. పవిత్ర సంగమ జలాన్ని వెంట తీసుకెళ్లిన ఆయన.. అక్కడి పవిత్ర గంగా సరస్సులో మరునాడు ఆ పవిత్ర జలాన్ని సమర్పిస్తానని తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మారిషస్ ప్రధానమంత్రి నవీన్ చంద్ర రామ్‌గూలం మధ్య జరిగిన ప్రతినిధి బృంద స్థాయి చర్చల్లో ముఖ్యమైన ఒప్పందాలు కూడా జరిగాయి. ఇరు దేశాలు 8 అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. ఇరువురు నేతలు ఓ సంయుక్త ప్రకటనను కూడా విడుదల చేశారు. తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి తీసుకెళ్లాలని ఇరుదేశాలూ నిర్ణయించాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రతకు భారత్ పూర్తి సహకారం అందిస్తుంది. మారిషస్‌లో పోలీస్ అకాడమీ, జాతీయ సముద్ర సమాచార భాగస్వామ్య కేంద్రాల ఏర్పాటు, తీర రక్షక దళ అవసరాలను తీర్చడంలోనూ భారత ప్రభుత్వం సహకారాన్ని అందిస్తుంది. డిజిటల్ ఆరోగ్యం, ఆయుష్ కేంద్రం, పాఠశాల విద్య, నైపుణ్యాలు, ప్రయాణం/రవాణా అంశాల్లో సహకారాన్ని మరింత విస్తృతం చేయనుంది. మానవాభివృద్ధిలో కృత్రిమ మేధ, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల ఉమ్మడి వినియోగంపైనా ఒప్పందం కుదిరింది. మారిషస్ ప్రజలకు భారత్ లో చార్ ధామ్ యాత్ర, రామాయణ ట్రయల్ సదుపాయాలను కల్పించాలని నిర్ణయించారు. మారిషస్ కొత్త పార్లమెంట్ భవనం నిర్మాణంలో భారత్ సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రజాస్వామ్యానికి తల్లి వంటి భారత్ మారిషస్ కు అందించే బహుమానంగా దీనిని ఆయన అభివర్ణించారు.

అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం ప్రత్యేక లక్ష్యాలను ప్రస్తావిస్తూ.. మారిషస్ ను ముఖ్య భాగస్వామిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సాగర్ (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్) భావనకు పదేళ్ల క్రితం మారిషస్ లోనే పునాదులు పడ్డాయని గుర్తు చేశారు. 'అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం మహా సాగర్ (అన్ని ప్రాంతాల్లో భద్రత, అభివృద్ధిలో పరస్పర, సంపూర్ణ పురోగతి)ను లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి కోసం వాణిజ్యం, పురోగతి దిశగా నైపుణ్యాభివృద్ధి, ఉమ్మడి భవిత కోసం పరస్పర భద్రతపై మన విధానం దృష్టి సారిస్తుందని స్పష్టం చేశారు. హిందూ మహాసముద్రంలో ఉనికిని పెంచుకోవడం కోసం భారత ప్రభుత్వం 2015 లో సాగర్ ప్రాజెక్టును ప్రారంభించిందని ప్రధానమంత్రి తెలిపారు. ●

# అతని జీవితం శుభ్రతకు అంకితం

(జననం - 1943 ఏప్రిల్ 2 | మరణం – 2023 ఆగస్టు 15)




***పుణ్య భూమి బీహార్ లో పుట్టిన ఆ బాలుడు సొంతింట్లో టాయిలెట్ సదుపాయం లేకుండానే పెరిగాడు. తన కుటుంబంలో మహిళలు బహిర్భూమికి వెళ్లాలంటే ఊరవతలికి వెళ్లక తప్పని పరిస్థితులను బాల్యంలోనే గమనించాడు. ఈ అనుభవాలే క్రమంగా టాయిలెట్ విప్లవానికి మార్గదర్శకుడిగా ఎదిగేలా ఆయనను ప్రేరేపించాయి. ఆయనే డాక్టర్ బిందేశ్వర్ పాఠక్... మహిళల ఆత్మగౌరవం కోసం సులభ్ స్వచ్ఛతా కాంప్లెక్సును ప్రారంభించాలన్న ఆయన ఆలోచన.. ఆ దిశగా ప్రజా ఉద్యమానికీ స్ఫూర్తినిచ్చింది. ఈ ఆలోచనలకు రూపమిస్తూ, 2014లో స్వచ్ఛ భారత్ మిషన్ ను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. స్వచ్ఛతను విస్తృతమైన జాతీయ లక్ష్యంగా మలిచారు.***

డాక్టర్ బిందేశ్వర్ పాఠక్ సాంప్రదాయక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టారు. ఆడుతూ పాడుతూ బొమ్మలతో, కథలతో గడిపే ఆరేళ్ల ప్రాయంలోనే స్వచ్ఛతపై ఆయనకు మమకారం మొదలైంది. నాటి సంకుచిత సమాజం అస్పృశ్యురాలిగా పిలిచే ఓ మహిళకు ఒకరోజు ఆయన అనుకోకుండా తాకాడు. నానమ్మ ఆయనను తిట్టింది, కుటుంబ సభ్యులు కోపగించుకున్నారు. కానీ, ఆ బాలుడి మనస్సులో ఎన్నో ప్రశ్నలు తలెత్తాయి. ఇంట్లో టాయిలెట్ లేకపోవడం వల్ల కుటుంబంలోని స్త్రీలు కూడా కాలకృత్యాల కోసం బయటకు వెళ్లాల్సిన పరిస్థితులున్నాయని గమనించాడు. ఈ సంఘటనలు అతడిని తీవ్రంగా ప్రభావితం చేశాయి. అతడు పెద్దయ్యాక, స్వచ్ఛతను ప్రోత్సహించడమే తన జీవిత లక్ష్యమైంది. టాయిలెట్ల విషయమై పనిచేయడం మొదలుపెట్టిన సమయంలో ఆయన అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఎన్నో కష్టాలు పడ్డారు, జనం ఎన్నో మాటలన్నారు. చాలా మంది ఆయనను ఎగతాళి చేశారు కూడా. కానీ, సామాజిక సేవ పట్ల ఆయన నిబద్ధత చాలా గొప్పది. దానికే ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. సేవా మార్గాన్ని వీడని డాక్టర్ పాఠక్.. అందులో ఎన్నడూ వెనుకడుగు వేయలేదు. మహాత్మా గాంధీ స్వచ్ఛతా భావాలను సంస్థాగతం చేశారు. ప్రజాస్వామ్యానికి నిలయమైన వైశాలిలో 1943 ఏప్రిల్ 2న జన్మించిన డాక్టర్ బిందేశ్వర్ పాఠక్.. స్వచ్ఛతా భావానికి అత్యంత వినూత్నంగా సంస్థాగత రూపానిచ్చారు.

ఇంటి చుట్టూనే దొరికే వస్తువులను ఉపయోగించి తక్కువ వ్యయంతోనే పూర్తి చేయగల డిస్పోజల్ కంపోస్ట్ టాయిలెట్‌ను 1968లో ఆయన నిర్మించారు. సులభ్ అంతర్జాతీయ సేవా సంస్థకు 1970లో పునాది పడింది. 1973లో బీహార్‌లోని అరా మునిసిపాలిటీకి చెందిన ఓ అధికారి డాక్టర్ పాఠక్‌కు రూ. 500 ఇచ్చి మన్సిపాలిటీ ఆవరణలో రెండు టాయిలెట్లు నిర్మించమని కోరారు. ఆయన చేపట్టిన కార్యక్రమంలో ఇది ప్రధానమైన మలుపు. అక్కడ డ్రై టాయిలెట్ ను సులభ్ టాయిలెట్ గా మార్చిన డాక్టర్ పాఠక్.. విశేషమైన ప్రశంసలు పొందారు. ఇక అప్పటినుంచి ఆయన చేపట్టిన కార్యక్రమం విశేషంగా పురోగమించింది. ఒకదానివెంట ఒకటిగా బీహార్ లో అనేక టాయిలెట్లను ఆయన నిర్మించారు.

దేశంలో 10,123కు పైగా పబ్లిక్ టాయిలెట్లను సులభ్ సంస్థ నిర్మించింది. అంతేకాకుండా గృహాల్లో దాదాపు 16 లక్షలు, పాఠశాలల్లో 32 వేలకు పైగానూ.. దాదాపు 2,500 మురికివాడల్లోనూ టాయిలెట్లను ఆ సంస్థ నిర్మించింది. వీటితోపాటు 200 కు పైగా బయోగ్యాస్ ప్లాంట్లను, 12 కి పైగా ఆదర్శ గ్రామాలను కూడా నిర్మించింది. ఇది మాత్రమే కాదు.. పది వేల మందికి పైగా సఫాయి కర్మచారి వ్యవస్థ (మాన్యువల్ స్కావెంజింగ్) నుంచి విముక్తులను చేసిన ఘనత కూడా డాక్టర్ బిందేశ్వర్ పాఠక్ కే దక్కుతుంది. బృందావన్, కాశీ, ఉత్తరాఖండ్ తదితర ప్రాంతాల్లో మహిళా సాధికారతకు సంబంధించిన అనేక కార్యక్రమాలను కూడా ఆయన చేపట్టారు. ముఖ్యంగా ఎవరూ లేని నిస్సహాయ మహిళలకు అండగా నిలిచేలా భారీ కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. డాక్టర్ బిందేశ్వర్ పాఠక్ 2023 ఆగష్టు 15న కన్ను మూశారు. ఆ సమయంలో ఆయనను స్మరించుకుంటూ.. "సామాజిక పురోగతి, బడుగు వర్గాల సాధికారత కోసం విస్తృతంగా కృషి చేసిన దార్శనికుడు ఆయన. ఆయనతో మాట్లాడిన అనేక సందర్భాల్లో, ప్రతిసారీ స్వచ్ఛత పట్ల ఆయనకున్న అభిలాష స్పష్టంగా వ్యక్తమయ్యేది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సామాజిక సేవా రంగంలో విశేష కృషికి గాను డాక్టర్ పాఠక్ కు 'పద్మ విభూషణ్' (మరణానంతరం) లభించింది.





PMO India @PMOIndia

हम सभी को अपने खाने के तेल में 10% की कटौती करनी चाहिए।

हमें हर महीने 10% कम तेल में काम चलाने का प्रयास करना है।

मोटापा कम करने की दिशा में ये एक बहुत बड़ा कदम होगा: PM @narendramodi



रक्षा मंत्री कार्यालय/ RMO India @DefenceMinIndia

आज जिस तरह से हमारी Air force की ताकत बढ़ रही है, उसमें हमारे जाँबाज और बहादुर Air warriors का तो योगदान है ही, लेकिन मैं समझता हूँ आपके द्वारा निर्मित equipment भी उतने ही महत्वपूर्ण हैं। आपके equipment ही हमारे Air warriors को वह ताकत प्रदान करते हैं, जिससे वो हमारी सीमाओं की सुरक्षा मजबूती के साथ कर पाते हैं: रक्षा मंत्री श्री @rajnathsingh



Amit Shah @AmitShah

बाबा केदारनाथ व हेमकुंड साहिब के तीर्थयात्रियों को आज मोदी जी ने बड़ी सौगात दी।

केन्द्रीय कैबिनेट ने उत्तराखंड में 'सोनप्रयाग से केदारनाथ' और 'गोविंदघाट से हेमकुंड साहिब' तक, दो रोपवे परियोजनाओं को मंज़ूरी दी है। इससे यहाँ आने वाले श्रद्धालुओं का समय बचेगा और यात्रा अधिक सुगम होगी। साथ ही, इन तीर्थ क्षेत्रों के दर्शन की समयावधि के विस्तार के साथ-साथ पर्यटन व रोजगार को भी बढ़ावा मिलेगा।



Nitin Gadkari @nitin_gadkari


गरीबों के अच्छे स्वास्थ्य के लिए, उन्हें कम लागत में दवा उपलब्ध कराने के उद्देश्य से प्रधानमंत्री श्री @narendramodi जी द्वारा कार्यान्वित 'प्रधानमंत्री भारतीय जन औषधि परियोजना' के अंतर्गत देश के गरीबो को दवाएं औसत बाजार मूल्य की तुलना में 50 से 90 प्रतिशत तक सस्ती मिलती है। सस्ती दवा के साथ साथ जन औषधि परियोजना रोजगार भी उपलब्ध करा रही है।



Dharmendra Pradhan @dpradhanbjp

Women-led development and women's empowerment has been at the heart of PM @narendramodi ji's governance model.

In the last ten years, Govt. of India has adopted a multi-sectoral approach to empower and uplift women, boost their participation in decision-making process, give them their fair share and make them equal partners in national progress. #WomensDay



Gajendra Singh Shekhawat @gssjodhpur

पीएम सूर्य योजना से जुड़े 10 लाख घर,
बिजली के क्षेत्र में भारत बन रहा आत्मनिर्भर।

प्रधानमंत्री श्री @narendramodi जी के मार्गदर्शन में भारत का ऊर्जा जगत नित नई ऊंचाइयों को छू रहा है।

#10LakhsForPMSuryaGhar

# PM: Mauritius is family, links India to wider Global South

Island Nation To Confer On PM Top Award



# PM urges cut in oil intake: '44 cr Indians may be suffering from obesity by 2050'



# New criminal law ensuring faster justice to females: PM



CENTRAL RAILWAY RUNS ALL-WOMAN VANDE BHARAT

# Govt has set target to make 3 cr 'Lakhpati Didis' in 5 years: Modi



# PM welcomes India's 58th tiger reserve in MP



# WOMEN'S SAFETY TOP PRIORITY: MODI



# Modi first Indian to get Mauritius' highest honour



PRIME MINISTER NARENDRA Modi will be the first Indian to receive Mauritiu highest honour, The Grand Commander of the Order o the Star and Key of the India Ocean, reports PTI.

# PM heads to Mauritius, pacts on maritime security, tackling financial crimes on table



బాబా సాహెబ్ 135వ జయంతి

# దార్శనికుడు బాబా సాహెబ్‌కు నివాళి

జననం - 1891 ఏప్రిల్ 14, మరణం – 1956 డిసెంబరు 6

*సమానత, సమత, న్యాయం అన్న భావనల స్ఫూర్తి భారతీయ సామాజిక నిర్మాణంలో శతాబ్దాలుగా కొనసాగుతున్నది. ఇందుకోసం వేల ఏళ్ల క్రితమే బుద్ధ భగవానుడు కరుణా మార్గాన్ని ప్రబోధించగా.. ఆధునిక భారతదేశంలో బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక న్యాయం దిశగా మార్గం సుగమం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నేడు 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్' అన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని ప్రబోధించిన డాక్టర్ బాబా సాహెబ్ సమసమాజ దార్శనికతే దీనికి స్ఫూర్తి. ఢిల్లీలోని అలీపూర్, మధ్యప్రదేశ్‌లోని మౌ, ముంబైలోని ఇందూ మిల్, నాగపూర్‌లోని దీక్షా భూమితోపాటు లండన్ లోని ఆయన గృహాన్ని 'పంచతీర్థ'గా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. తద్వారా, దేశ నిర్మాణంలో బాబా సాహెబ్ కృషి నుంచి యువతరం ప్రేరణ పొందుతుంది.*



"డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పిస్తున్నాను. భారతదేశ పురోగతికి ఆయన ఎనలేని కృషి చేశారు. దేశం కోసం ఆయన కలలను సాకారం చేసే దిశగా మన నిబద్ధతను పునరుద్ఘాటించాల్సిన రోజు ఇది."

\- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి


న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI No. : DELTEL/2020/78829 APRIL 1-15, 2025

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2023-25, WPP NO U(S)-94/2023-25, posting at BPC, Market Road, New Delhi-110001 on 26-30 advance Fortnightly (Publishing Date March 17, 2025, Pages - 44)

**Editor in Chief**
**Dhirendra Ojha**
Principal Director General,
Press Information Bureau, New Delhi

**Published & Printed by:**
**Yogesh Kumar Baweja**,
Director General, on behalf of
**Central Bureau Of Communication**

**Published from:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003

**Printed at**
**Kaveri Print Process Pvt. Ltd.**
**A-104 Sector-65,**
**Noida-201301 U.P.**

Telugu
Vol. 5 Issue 19